18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
5 నవంబర్ 2024 మంగళవారం పేజీలు : 14

# అనగారిన వర్గాల కోసం సమగ్ర కుటుంబ సర్వే

- సర్వేకు అందరూ సహకరించాలి
- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండమోని జయమ్మ


సమావేశంలో మాట్లాడుతున్న గుండెమోని జయమ్మ

మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 04) : అణగారిన వర్గాలకు ఉపయోగపడే విధంగానే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుందని, రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు గుండెమోని జయమ్మ అన్నారు. మిగతా 2లో

# టెంపుల్ టూరిజంగా కీసరగుట్ట

- సామూహిక దీపోత్సవంలో పాల్గొన్న దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- మహిళలకు పసుపు, బొట్టు, కుంకుమ, జాకెట్లు, గాజులు అందజేసిన మంత్రి సురేఖ.....



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర మేజర్ న్యూస్ (నవంబర్,04): టెంపుల్ టూరిజంగా కీసరగుట్టను మార్చే ఉద్దేశంతో ప్రభుత్వం ఆలోచిస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నా రు. కార్తీక మాసం సందర్భంగా మొదటి సోమవా రం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం లో నిర్వహించిన సామూహిక దీపోత్సవంలో దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ శివాలయాల్లో నిర్వహించనున్న సామూహిక దీపోత్సవం కార్యక్రమం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మిగతా 3లో

## అనుమతులు లేకుండా

# భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలు

అధికారుల ఉదాసీనతపై గ్రామస్తులు ఆగ్రహం


బహుళ అంతస్తుల భారీ అక్రమ నిర్మాణం

జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 04): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో శామీర్‌పేట్ మండలంలోని అలియాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయి. గ్రామపంచాయతీ నుండి అనుమతులు లేకుండా ఈ నిర్మాణాలు కొనసాగుతుండగా, సంబంధిత అధికారులు స్పందించకపోవడం పై గ్రామస్తులు అధికారుల పై అనుమానంతో, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు జిల్లా అధికారులను ఈ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలియాబాద్ గ్రామంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి, తగిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడిన వారౌతారని, గ్రామస్తులు సూర్య ప్రతినిధితో పేర్కొన్నారు.

## పేకాట స్థావరాల పైన టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

- జిల్లా వ్యాప్తంగా 73 మందిపై కేసు నమోదు
- 1,98,780 రూపాయలు, 55 సెల్ ఫోన్స్ సీజ్ చేశారు
- జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్ 04): 3 లో

## మాలదారణం... నియమాల తోరణం

- అయ్యప్ప స్వామి దీక్షా విధానాలు
- స్వామి వారికి పూజ విధానం
- అయ్యప్ప మాల పవిత్రత
- ఆరోగ్యానికి దోహదం చేసే మాలాధారణ...

: హరి హర నందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త మల్లారెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 4) : 3 లో

## రాహుల్ గాంధీకి ఘన స్వాగతం

పలికేందుకు పార్టీ శ్రేణులు తరలిరావాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 04) : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, బరేలి పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ మంగళవారం హైదరాబాద్ నగరానికి రానున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజవర్గం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లి స్వాగతించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ మిగతా 2లో

# విద్యా రంగాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేశారు

- నిరుపేద విద్యార్థులకు అండగా కాంగ్రెస్
- కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు04) ః పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని, నిరుపేద విద్యార్థుల పట్ల వివక్ష చూపుతూ పైశాచిక ఆనందం పొందిందని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో ఉంటున్న విద్యార్థులకు పెంచిన మెస్, కాస్మోటిక్ చార్జీలను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా వసతిగృహంలో ఉన్న విద్యార్థినులు ఎమ్మెల్యేకు సాదరస్వాగతం పలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్నివిధాల ముందుకు పోతున్నట్లు తెలిపారు. మిగతా 2లో


విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

# విద్యా రంగాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేశారు





**మొదటిపేజీ తరువాయి...** ఇటీవలే షాద్‌నగర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా స్థానిక జూనియర్ కళాశాల శిధిలావస్థకు చేరుకోవడంతో అందరి సహకారంతో నూతన భవన నిర్మాణం చేపడుతున్నామని, ఇదంతా పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అందించడం కోసమేనన్నారు. 17 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వసతి గృహాల్లో ఉంటున్న వారికి మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంలో ఓ మహిళ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినులకు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని తన దృష్టికి తెచ్చినట్లు గుర్తుచేశారు. బాలికలకు 75 రూపాయలు ఉన్న కాస్మోటిక్ చార్జీలను 275 రూపాయలకు, బాలురకు 62 రూపాయలు నుండి 200 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. చాలీ చాలని మెస్ చార్జీలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద విద్యార్థులకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. తొమ్మిదేళ్ల పాటు బాసర ట్రిపుల్ ఐటీ వంటి విద్యాసంస్థలకు మౌళిక సదుపాయాల కోసం నిధులు కేటాయించలేదన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు కూడా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని కోరారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుండి ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఐఏఎస్‌లు అయ్యారని విద్యార్థులకు వివరించారు. అనంతరం పెరిగిన కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందించారు.

విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే..

పెరిగిన డైట్ చార్జీలను వివరించిన ఎమ్మెల్యే విద్యార్థినులతో కలిసి వసతిగృహంలోనే భోజనం చేశారు. ప్రతిరోజు విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఏవైనా సమస్యలుంటే వార్డెన్ నేరుగా తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేయడం పట్ల వసతి గృహం విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, చెంది తిరుపతిరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, ముబారక్ ఖాన్, అందె మోహన్, ఖదీర్, పులిమామిడి రాజేష్ గౌడ్, జాంగారి రవి, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనగారిన వర్గాల కోసం సమగ్ర కుటుంబ సర్వే

**మొదటిపేజీ తరువాయి...**
ఇటీవల శంషాబాద్‌లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు... సర్వే అనంతరం దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. సమగ్ర సర్వేతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. కులగణన అనేది ప్రభుత్వ కార్యక్రమమైనా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలందరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. సామాజిక న్యాయం చేస్తామంటున్న బీజేపీ కులగణన చేయలేదని విమర్శించారు. తెలంగాణలో కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలబడడమే ప్రభుత్వ ఆలోచన అన్నారు. సర్వే సజావుగా కొనసాగేందుకు అధికారులకు కాంగ్రెస్ కార్యకర్తలు సహకరించాలన్నారు.

## రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు తరలిరావాలి

**మొదటిపేజీ తరువాయి...** చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముంగి జైపాల్‌రెడ్డి, నరేందర్, అశోక్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు సుమారు 3 వేల మంది కార్యకర్తలతో డైరీఫాం చౌరస్తా నుంచి తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, చైర్మెన్‌లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల గణనను అధికారులు బాధ్యతాయుతంగా అమలు చేయాలి - ఎంపీడీఓ నరేందర్ రెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 4): మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సామాజిక కుల గణనను సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపీడీఓ నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... సామాజిక ఇంటింటి కుల గణనను అధికారులు అందరూ బాధ్యతయుతంగా, సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన సర్వే నిర్వహిస్తుందని, ఎక్కడా పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు, మారే ఇతర విషయాలకు తలొగ్గకుండా, సర్వేను సాఫీగా నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు ఈనెల 6 నుంచి సర్వేను ప్రారంభించి నిర్వహిస్తారని, ప్రజలందరూ కుల గణన సర్వేకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్క ఎన్యూమరేటర్ 150 ఇళ్లు సర్వే చేయాల్సి ఉంటుందని, సర్వే చేసే ఇండ్లకు స్టిక్కర్ అంటించాలని తెలిపారు. అన్ని విషయాలు దృష్టిలో ఉంచుకొని పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఏ ఎస్ ఓ కవిత, ఏంఈఓ పాండు రంగా రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్య సాకేతం ముచ్చింతల్ లో తిరునక్షత్ర వేడుక



శంషాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 04) : శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి తిరునక్షత్ర మహోత్సవం ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు దివ్య సాకేత క్షేత్రంలో తీర్థగోష్టి మరియు ఆరాధన ముగించుకొని ప్రధాన వేదిక వద్దకు 10 గంటలకు జీయర్ అవార్డు కార్యక్రమం జరిగింది 31వ జీయర్ పురస్కారం శ్రీమాన్ ఖగేంద్రాచార్య సువేదీ శుక్ల యజుర్వేద సలక్షణ ఘనపాటి వారికి లభించినది అలాగే ఈసారి విద్వన్మణి" సత్కార గ్రహీత డా : శ్రీమాన్ బేతవోలు రామబ్రహ్మం పశ్చిమగోదావరి జిల్లా వాసులు ఈ కార్యక్రమానికి అహుబలి జీయర్ స్వామి మరియు దేవనాద్ జీయర్ స్వామి అలానే మైహోమ్స్ గ్రూప్స్ చైర్మన్ శ్రీ జూపల్లి రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి ఘనస్వాగతం పలకలి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 04) : జేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల కార్య సమావేశంలో రేపు మన యువనేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న బీసీ కుటుంబ సర్వే ప్రారంభించుటకు విచ్చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ పెద్దఎత్తున బేగంపేట్ ఎయిర్ పోర్టుకు తరలి వెళ్లి యువ నాయకునికి స్వాగతం పలకాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఓటు హక్కును నమోదు చేసుకోండి

★నవంబర్ 28 వరకు సవరణలకు అవకాశంప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం : బడంగ్పేట్ బిజెపి ఉపాధ్యక్షుడు శివారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 04): జి ఎస్ ఆర్ కులగణతో బడుగు బలహీన వర్గాలకు వచ్చే స్థానిక ఎన్నికలలో ఓటు వేసే హక్కు యువత నమోదు చేసుకోండి అని బడంగ్పేట్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు శివారెడ్డి పేర్కొన్నారు. నవంబర్ 28 వరకు కొత్త ఓటు నమోదు సవరణలు అభ్యంతరలకు ఎలక్షన్ కమిషన్ అవకాశం ఇచ్చిందని జి ఎస్ ఆర్ అన్నారు. ఓటు వేసే హక్కును యువత 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. 9 10 తేదీల్లో బూత్ లెవెల్ ఆఫీసర్లు ( బి ఎల్ ఓ ) మీ ప్రాంతాలలో అందుబాటులో ఉండి ఈ ప్రక్రియను పూర్తి చేస్తారని చెప్పారు. తుది జాబితను జనవరి 6,2025 వరకు ప్రకటిస్తారని శివారెడ్డి తెలిపారు. ఎవరైనా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఆధార్ ఫోటో కరెంట్ బిల్లుతో వస్తే ఓటరుగా నమోదు చేసుకునేందుకు యువత ఆసక్తి చూపాలని ప్రజాస్వామ్యంలో ఓటే కీలకమని భారతీయ జనతా పార్టీ బి ఎం సి కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు శివారెడ్డి అన్నారు.

## బిల్లులు ఇవ్వకుండ సర్పంచ్‌లను వేదించిన పాపం బిఆర్‌ఎస్ ప్రభుత్వానిదే

### – ఎస్.బి.పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 04): తెలంగాణలో గడిచిన పదేండ్లుగా అధికారంలో ఉన్న బిఆర్‌స్ ప్రభుత్వం తెచ్చిన కొత్త పంచాయతిరాజ్ చట్టంతో గ్రామపంచాయతిల సర్పంచ్‌లు అనేక ఇబ్బందులకు గురయ్యారని కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి తాజా మాజీ సర్పంచ్ , సర్పంచ్‌ల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ ఆరోపించారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతిలకు చెల్లించాల్సిన నిధులు సక్రమంగా చెల్లించకపోగా కేంద్రం నుండి గ్రామపంచాయతిలకు విడుదలయ్యే నిధులు సైతం రాష్ట్ర ప్రభుత్వం ఇతర పధకాలకు మళ్ళించి జి.పిలలో సమస్యలు పేరుకుపోయేందుకు కారణమైనట్లు ఆయన విమర్శించారు. ఈ మేరకు సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్‌తో పాటు అప్పటి ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావులు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లాలని కుఠిల యత్నాలు సాగిస్తూ ధర్నాలు, ఆందోళనలు చేపట్టడం సిగ్గుచేటని అంబటి విమర్శించారు. ధర్నాలు చేసేకంటే ముందు బిఆర్‌ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు ఎందుకు విడుదల చేయలేదో కేటిఆర్, హరీష్‌రావులు ప్రజలకు వివరించాలని అంబటి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ నిధులు నేరుగా గ్రామపంచాయతీలోకి వచ్చే వాటిని డిజిటల్ కి ద్వారా దారి మళ్లించిన ఘనత బిఆర్‌ఎస్ ప్రభుత్వానిదని విమర్శించారు. గత ప్రభుత్వ హాయంలో గ్రామపంచాయతీ సిబ్బందికి ఎనిమిది, పది నెలల పాటు వేతనాలు చెల్లించకున్నా, వివిధ అభివృద్ధి పనులను నిధులు విడుదల చేయకుండానే పూర్తిచేయాలని ఆంక్షలు పెట్టినా సర్పంచ్‌లు కిమ్మనకుండ లక్షల రూపాయలు అప్పులు తెచ్చి ప్రభుత్వ లక్ష్యంలో భాగస్తులైనట్లు వివరించారు. అంతేగాకుండ సిబ్బందికి గత సర్పంచ్‌లు సొంత నిధులతో జీతాలు ఇచ్చుకుంటూ గ్రామ సభలు నడిపించినట్లు అంబటి గుర్తుచేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌లకు ఓరగబెట్టింది ఏమీ లేదని, డంపింగ్ యార్డ్ , స్మశాన వాటికలు, రైతువేదికల బిల్లులు కూడా గత ప్రభుత్వ హయాంలో నుండే పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. బిల్లులు చెల్లించకుండ సర్పంచ్‌లను వేదింపులకు గురిచేసిన బిఆర్‌ఎస్ నేడు కపట ప్రేమ నటిస్తూ ధర్నాలకు పూనుకోవడం సిగ్గుచేటని అంబటి ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే, కాంగ్రెస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే, మసి పూసి మారేడుకాయ చేసినట్టుగా బిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేయాలని కుట్రలు సాగిస్తున్నా ప్రజలు వారి మాటలు నమ్మేస్థితిలో లేరని అంబటి ధీమా వ్యక్తం చేశారు.

# పేకాట స్థావరాలపైన టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

- జిల్లా వ్యాప్తంగా 73 మందిపై కేసు నమోదు
- 1,98,780 రూపాయలు,55 సెల్ ఫోన్స్ సీజ్ చేశారు
- జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (నవంబర్ 04):ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో పేకాట ఆడుతున్న వారిపైన దాడులు చేసి 9 కేసులు నమోదు చేయడం జరిగిందని,ఒక గంజాయి కేసు నమోదు చేసి 500 గ్రాముల గంజాయి కూడా సీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. వికారాబాద్ పట్టణంలోని బీజెఆర్ చౌరస్తా లో గంజాయి తరలిస్తున్న నిందితున్ని జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం అదుపులోకి తీసుకోని అతని నుంచి 500 గ్రాముల గంజాయి సిజ్ చేయడం జరిగిందన్నారు.వికారాబాద్ పట్టణంలోని ఫాతే గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు పేకాట ఆడుతున్న 6 గురిని టాస్క్ ఫోర్స్ బృందం అదుపులోకి తీసుకోని 7900 మరియు 3 సెల్ ఫోన్ లు సిజ్ చేయడం జరిగిందన్నారు.వికారాబాద్ పట్టణంలోని అనంత పద్మనాభ షాప్ లో పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకోని వారి నుంచి 11,630 రూపాయలు, 6 సెల్ ఫోన్ లు సిజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బకాపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకోని 10,540 రూపాయలు, 3 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.కొడంగల్ పిఎస్ పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న 10 మందిని జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకోని 31,800 రూపాయలు, 8 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.దౌల్తాబాద్ పిఎస్ పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకోని 14,680 రూపాయలు, 10 సెల్ ఫోన్స్ సిజ్ చేయడం జరిగిందన్నారు.కొడంగల్ పిఎస్ పరిధిలోని కస్తూరిపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకోని 13,930 రూపాయలు, 5 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.కొడంగల్ పిఎస్ పరిధిలోని కొడంగల్ గ్రామంలో పేకాట ఆడుతున్నా 6 మందిని అదుపులోకి తీసుకోని 13,260 రూపాయలు, 6 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొవడం జరిగిందన్నారు.బొంరాస్‌పేట్ పిఎస్ పరిధిలోని బొంరాస్‌పేట్ గ్రామంలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకోని 14,670 రూపాయలు, 7 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.తాండూర్ పిఎస్ పరిధిలోని తాండూర్ లో పేకాట ఆడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకోని 80,270 రూపాయలు, 7 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 9 పేకాట కేసులు నమోదు చేసి 73 మందిని అదుపులోకి తీసుకోని 1,98,780 రూపాయలు,55 సెల్ ఫోన్స్ సిజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఒక గంజాయి కేసులో 500 గ్రామాల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో ఎక్కడైనా పేకాట ఆడిన, ఇసుక,పిడిఎస్ రైస్ అక్రమ రవాణాలు చేసిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులుకి సమాచారం అందించాలని ఆయన తెలిపారు.టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించవచ్చునని వెల్లడించారు.

# టెంపుల్ టూరిజంగా కీసరగుట్ట

మొదటిపేజీ తరువాయి...



సాయంత్రం కన్నుల పండువగ నిర్వహించారు. సామూహిక దీపోత్సవంలో దాదాపు 200 మంది మహిళలకు మంత్రి కొండా సురేఖ పసుపు, బొట్టు, కుంకుమ, జాకెట్టు, గాజు లు, ప్రసాదం కిట్లను అంద జేశారు .అనంతరం, రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అనుగ్రహ ప్రవచనమును కార్తీక వైభవం గురించి తెలియజేసారు. ఆదివారం, సోమవారం నాడు శ్రీ వినాయక నాట్యమండలి సురభి వారు భూకైలాస్, మాయాబజార్ నాటకాలు నిర్వహించారు. మంత్రితో పాటు దేవాదాయ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్, కమీషనర్,ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి,కీసర ఆర్డీవో సైదులు, తహశీల్దార్ అశోక్ కుమార్, ఈవో సుధాకర్ రెడ్డి, చైర్మన్ తాటకం నాగ లింగం శర్మ,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి,కీసర గుట్ట పౌండర్ ట్రస్ట్ సభ్యులు,వివిధ మండలాల కాంగ్రేస్ పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాలదారణం... నియమాల తోరణం

- అయ్యప్ప స్వామి దీక్షా విధానాలు
- స్వామి వారికి పూజ విధానం
- అయ్యప్ప మాల పవిత్రత
- ఆరోగ్యానికి దోహదం చేసే మాలాధారణ... : హరి హర నందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త మల్లారెడ్డి





మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 4) :భక్తులు కార్తీక మాసం నుండి దాదాపు మార్గశిర పుష్య మాసాల వరకు దృఢమైన నియమాలను ఆచరిస్తూ ఉంటారు. ఐహికమైన సౌఖ్యాలను, పరిత్యజించడం, మద్యం, మాంసం, ధూపమపనాది విన్యాసాలకు దూరంగా ఉండటం స్వామి చింతనలో, స్వామి భక్తులతో సమయం గడపడం, సాత్విక జీవనం అవలంభించడం ఈ దీక్షలో ముఖ్య లక్షణాలు. వీరు ప్రతి నిత్యం తెల్లవారు జామున నిద్ర లేచి చన్నీటి స్నానాలు చేయడంతో మొదలవుతుంది. నల్లని వస్త్రాలు, తులసి మాల, నుదుట విభూధిపై గంధం బొట్టు ధరించి రోజులో అధిక భాగం పూజ, భజనాదికార్యక్రమాలతో గడుపుతారు. కటిక నేల మీదనే పడుకుంటారు. అందరిని స్వామి అని సంబోధిస్తూ దుర్భషణాలకు దూరంగా ఉండి 41 రోజుల పాటు నియమాలతో, భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి మాలను ధరిస్తారు. స్వామి యందు నిశ్చలమైన భక్తి భావనలు కలిగి శబరిమల యాత్రకు మాల ధరించి మూడు, నాలుగు సార్లు వెళ్లి వచ్చి బ్రహ్మచర్య వ్రతమును పాటించిన వారిని గురుస్వామిగా ఎన్నుకుని వారి చేత మాలను ధరిస్తారు. దీక్షను తీసుకోవాలనుకునే భక్తులు గురుస్వామి వద్ద నుండి ఉపదేశంతో మాలను ధరిస్తారు. మాలధారణ అనంతరం మనసును శరీరాన్నిభగవంతునికి అంకితం చేయాలి. అందరిని భగవంతుని రూపాలుగా భావించి అయ్యప్ప శరణగోషను విడవకుండా నిత్య భజనా కార్యక్రమాల్లో పాల్గొంటారు. దేవాలయానికి వెళ్లిగాని, అయ్యప్పను దర్శించుకోవడం ద్వారా గాని, అయ్యప్పను పూజించడం సాధారణంగా ఇతర దేవుళ్ల పూజలాగానే ఉంటుంది. దీక్ష తీసుకుని అయ్యప్ప దర్శనం కోసం వెళ్లడానికి కఠినమైన నియమాలను అనుసరిస్తూ ప్రతిరోజు చేసే భజన, పూజాది కార్యక్రమాల్లో కొత్త వైవిషం కనిపిస్తుంది.

**అయ్యప్ప స్వామి దీక్షా విధానాలు :**



దీక్ష తీసుకోవాలనుకునే వారు ముందు గురుస్వాముల ద్వారా ముద్రమాల ధారణ చేయించుకోవాలి. ఇందుకు నల్లరంగు లుంగీలు, నల్లరంగు చొక్కాలు, నల్లరంగు కండువాలు, ఇంకా అవసరమైన బనియన్లు, డ్రాయర్లు వంటివి కూడా ఒక 3 జతల చొప్పున తీసుకోవాలి. నల్లటి ఒక దుప్పటితో పాటు దీక్షా కాలం ముగిసే వరకు ఈ వస్త్రాలనే వినియోగించాలి. తులసి మాల, రుద్రాక్ష మాల, గంథంమాల, తామర గింజల మాల, స్పటికముల మాల వీటిలో మీకు నచ్చిన రెండు మాలలు, అయ్యప్ప స్వామి ముద్ర (డాలర్) తీసుకోవాలి. పై సామాగ్రితో పాటు ఒక కొబ్బరి కాయ, 6 అరటి పండ్లు, 100 గ్రాముల నువ్వుల నూనె, అగరబత్తులు, గంథపు డబ్బ, విభూధి, కుంకుమ, పూలు, జీడిపప్పు, ఎండు ద్రాక్ష, పంచదార, కర్పూరము, సామాగ్రి తీసుకుని గురుస్వాముల వద్దకు వెళ్లి దీక్ష మాల వేయవల్సిందిగా ప్రార్థించగా వారు తెల్లవారు జామున దీక్ష చేపట్టే వారు శిర స్నానం చేసిన తరువాత వీరు తెచ్చిన సామాగ్రితో అయ్యప్ప స్వామికి పూజ చేసి రుద్రమాలను మెడలో వేసి దీక్షను ప్రారంభిస్తారు.

**పూజ ద్రవ్యాలు...:**

స్వామి రూపంతో కూడిన తులసి పూసలమాల, తామర పూల దండ, దీప స్థంబాలు, సాంబ్రాణి కడ్డీలు, కలశపాత్ర, అక్షింతలు, విడిపూలు, మూరపూల దండ, ఆవు పాలు, పన్నీరు, మంచి నూనె, రెండు టెంకాయలు, రెండు కిలోల బియ్యం, పంచపాత్ర, ఉద్దరిణి, నలుపు లేక కాషాయ వస్త్రాలు అవసరం అవుతాయి.

**పూజ విధానం...:**

శ్రీ అయ్యప్ప పటముకు ముందు ఒక దీప స్థంభం, పటమునకు ఎదురుగా మరో దీప స్థంభం, అరటి ఆకుపై బియ్యం పోసి దాని మీద ఒక దీప స్థంభం ఉంచాలి. నాలుగు వైపుల నాలుగు తమల పాకులు, రెండేసి వక్కలు, ఒక టెంకాయ ఉంచవలెను. మాలను ధరించే వారు తలస్నానం చేసి, నల్ల వస్త్రములు ధరించి జగద్గురువుకు మొక్కి అయ్యప్పను మనసారా స్మరించి ఆచారం ప్రకారం విభూధిని ధరించి గురువుకు నమస్కరించి మాలను ధరింప సిద్ధంగా ఉండాలి.

**స్వాములు తమ ఇంటి వద్ద పూజలు...:**



తమ ఇళ్ల వద్ద పూజలు స్వాములు అయ్యప్ప పటములను ఉంచి ప్రూజించవచ్చు. అష్టోత్తర పూజలు, భజనలు, లింగాష్టకమ్, ఉయ్యాల పాట మొదలగు వాటిని 18 ప్రమిధలతో కర్పూర హారతిని వెలిగించాలి. ఇంటికొచ్చిన స్వాములకు పాద నమస్కారములు చేసి వారికి ఫలహారములు సగౌరవంగా చేయాలి. ఈ విధంగా ఏర్పాటు చేసి స్వామి దర్శనము ఇరుముడితో సన్నిధానముకు యాత్ర చేయాలి.

**41 రోజుల పాటు దీక్ష :**

అయ్యప్ప దీక్ష మండల కాలం అంటే 41 రోజులు చేస్తారు. దీక్ష సమయంలో నల్లని వస్త్రాలు ధరించడం పాద రక్షలు లేకుండా నడవడం, ఎదుటి వారిని స్వామి అని గౌరవించడం, సాత్వికాహారం, నేలపై నిద్ర చేయడం, శీతల స్నానం చేయడం వంటివి ఎన్నో నిబంధనలు ఉన్నాయి. అందుకేమాలధారనను నియమాలతోరణమని అంటారు. ఈ నియమాలు ఆరోగ్యానికి ఎంతో సహకరిస్తాయని సైతం గురుస్వాములు చెబుతున్నారు. వీటిని శాస్త్రీయంగా పరిశీలిస్తే ఎన్నో ఉపయోగాలు కనిపిస్తాయి.

**అయ్యప్ప మాల పవిత్రత :**

మాలలు ఏవైనా నియమం ఒక్కటే ప్రస్తుతం రాష్ట్రమంతటా అయ్యప్పమాలలే కాకుండా భవానీ, శివ, ఆంజనేయ స్వామి మాలధారణలు జరుగుతాయి. ఏ దేవుని దీక్ష చేసినా నియమాలు ఒక్కటే. ఆయా దేవతామూర్తుల దీక్షను బట్టి వస్త్రాధారణ మారుతుంది తప్పా నియమాలు ఒక్కటే. ప్రతి సంవత్సరం అన్ని రకాల మాలలు వేసేవారు. లక్షల మంది వరకు ఉంటారన్నది అంచనా.



**ఆరోగ్యానికి దోహదం చేసే మాలాధారణ... : హరి హర నందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త మల్లారెడ్డి**

అయ్యప్ప మాలధారణ ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుంది. చెప్పులు లేకుండా నడవడం, మూడు పూటల స్నానం చేయడం, శాఖాహారం తీసుకోవడంతో శరీరం కాంతివంతంగా తయారవుతుంది. కొన్ని రోగాలు దూరమవుతాయి, మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

# అండర్‌పాస్ బ్రిడ్జి కిందనుండి ఎత్తైన వాహనాలు వచ్చిపోయేదెలా..!

- తిమ్మాపూర్ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద నిత్యం భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు
- లోడ్‌తో వచ్చి బ్రిడ్జి కిందుగా ఇవతలికి చేరుకునే క్రమంలో ఇరుక్కుపోతున్న భారీ వాహనాలు
- టైర్లలో గాలితీసి ఇతర వాహనాల సహాయంతో బ్రిడ్జీ కిందనుండి బయటకు తీయాల్సిన దుస్తితి
- సంబంధిత అధికారులు వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ఇబ్బందులు తీర్చాలంటున్న స్థానికులు




కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): నిత్యం వంద లాది భారీ వాహనాలతో పాటు ఇతర చిన్న వాహనాలు రాకపోకలు సాగించే కొత్తూర్ మండలం తిమ్మాపూర్ రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి సంబంధితశాఖల అధికారుల ముందుచూపు, ప్రణాళికా లోపంతో బ్రిడ్జీ కిందనుండి ఇవతలి వైపుకు చేరుకోవడానికి భారీ వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నది. భారీ లోడ్‌తో వచ్చి ఇతర దారి లేకపోవడంతో బ్రిడ్జీ కింద నుండి వెళ్తున్న క్రమంలో లోడ్‌తో సహ ఇరుక్కుపోయి టైర్లలో గాలితీసి, ఇతర వాహనాల సహాయంతో బయటకు తీయాల్సి వస్తున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే కొత్తూర్ మండలం తిమ్మాపూర్ నుండి నందిగామ మండలం చేగూర్ కు వెళ్లే రోడ్డు మార్గంలో తిమ్మాపూర్ సమీపంలోని రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జ్ ఎత్తు తక్కువ ఉండడం మూలంగా ఎత్తయిన వాహనాలు ఈ బ్రిడ్జి కిందనుండి అవతలి వైపుకు చేరుకోవడానికి ఇరుక్కుపోవాల్సిందే. ఈ క్రమంలో సోమవారం ఎత్తయిన ట్రక్కు బ్రిడ్జీ కిందనుండి వెళ్తూ బ్రిడ్జి మధ్యలో ఇరుక్కుపోయింది. దీంతో చేగూర్ వైపు వెళ్ళాల్సిన ఇతర వాహనదారులు, ప్రయాణికులు దారిలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ క్రమంలో స్థానికులు సదరు ఇరుక్కుపోయిన వాహన టైర్లలో నుంచి గాలి తీయడంతో వాహన ఎత్తు తగ్గి ఇతర వాహన సహాయంతో బ్రిడ్జి కిందనుండి బయటకు తీశారు. కాగా చేగూర్‌తో పాటు వివిధ గ్రామాలు, కంపెనీలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిలో బ్రిడ్జీ నిర్మాణ సమయంలో సంబంధితశాఖ అధికారులు సరైన ప్రణాళిక రూపొందించకుండ ఆదర బాదరగా పనులు చేపట్టినందున్నే ఈ పరిస్థితి దాపురిస్తున్నట్లు స్థానికులు, వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి భవిష్యత్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని వారు కోరుతున్నారు.

# మాడ్గుల మీదుగా శ్రీశైలానికి ఆర్టీసి బస్సును నడుపాలని మంత్రికి వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 04):ప్రతియేటా పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని హైద్రాబాద్ నుండి మాల్, మాడ్గుల, ఇర్విన్, చారగొండ, డిండి మీదుగా శ్రీశైల దేవస్థానానికి ఆర్టీసి బస్సును నడిపేలా చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం రాష్ట్ర రోడ్డురవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైద్రాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేసినట్లు రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్ తెలిపారు. హైద్రాబాద్ నుండి మాడ్గుల మీదుగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి బస్సు సౌకర్యం లేక భక్తులు పొరుగు మండలమైన ఆమనగల్లు, కల్వకుర్తిలకు చేరుకొని దైవ దర్శనానికి వెళ్తున్నారని, అదేవిధంగా మాడ్గుల మండల కేంద్రంలో ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్టీసి బస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేయాలని, స్థానికంగా బస్ స్టేషన్ లేక ఎండాకాలం, వర్షాకాలంలో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మంత్రికి విన్నపించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు భాస్కర్ వివరించారు. మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసినవారిలో కురుమసంఘం నాయకులు ఎమ్మె బీరయ్య, రేవంత్‌మిత్రమండలి నాయకులు గణేష్ తదితరులు ఉన్నట్లు భాస్కర్ వివరించారు.

# కులగణనపై ఎస్‌జిటిలకు అవగాహన సమావేశం





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేపై సోమవారం ఎస్‌జిటిలకు అవగాహన సమావేశం నిర్వహించారు. స్థానిక రైతువేదికలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎంపిడిఓ కుసుమమాధూరి, తహసీల్దార్ సి.హెచ్ లలిత, మున్సిపల్ కమీషనర్ వసంత, ఎంఇఓ పాండు, ఏఎస్‌ఓలు హాజరై ఈనెల 6 నుండి ప్రారంభించే కుల గణన కు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన ఫారమ్‌ను, ప్రజలనుండి సేకరించాల్సిన వివరాలను ఎస్‌జిటిలకు వివరించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలల ఎస్‌జిటిలు, ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని రాంనుంతల పెద్దతాండను ఎంపిడిఓ కుసుమమాధూరి సందర్శించి గ్రామపంచాయతిలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి పంచాయతి రికార్డులు తనిఖీ చేశారు. ఆమె వెంట గ్రామకార్యదర్శి , పంచాయతి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు04) : అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన మాజీ సర్పంచ్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని కొంగగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ సీతారాం నాయక్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

★పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ ★ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన వ్యవసాయ సహకార సంఘం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 04): వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు, రైతులతో కలిసి సహకారం సంఘం ఆవరణలో ప్రారంభించారు. వరిధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి రూ.2320/, సాధారణ రకానికి రూ.2300/ రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.సన్నరకాలకు 500 బోనస్ అందిస్తారని చైర్మన్ తెలిపారు. ధాన్యాన్ని అన్ని నాణ్యత ప్రమాణాలతో నమూనా మండల వ్యవసాయ అధికారులతో టోకెన్ పొంది కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని తెలిపారు. మండల రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని అధిక ధరను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, సంఘం డైరెక్టర్లు సురసాని శేఖర్‌రెడ్డి, నర్ల నర్సింహ,గానుగుపేట అంజమ్మ, తీగల జగదీశ్వర్‌రెడ్డి సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి, సాధ పాండురంగారెడ్డి,ఎఏఓ కృష్ణ కుమార్,ఏఈవో రాజు, మానిటరింగ్ అధికారి యు.రమేష్, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి,రైతులు, సిబ్బంది మంచాల రాకేష్, కాల మహేష్, శంకరి పర్వతాలు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు4): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో శైలజారెడ్డి, కమీషనర్ వాణిరెడ్డిలు అన్నారు. సోమవారం మహేవ్వరం మండల సమవేశ మందిరంలో , తుక్కుగూడ మున్సిపల్ కార్యాయలంలో స్కూల్ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేను ఈ నె ల 6 నుండి సామాజిక,ఆర్థిక రాజకీయ కుల సర్వేను ప్రజలందరు సహకరించాలని కోరారు.మొత్తం 70 ఎన్యుమరేషన్ బ్లాకులుగా విభజించారని వాటికి సరైన సమాధానలు తె లుపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎన్యుమరేటర్లకు శిక్షణలో బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 04) : సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. సోమవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో భాగంగా షాదాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని సర్వేను నిర్వహించాలన్నారు. ఎలాంటి అనుమానాలకు తావివ్వకుండా సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్జీటీ టీచర్లు, ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ ఆఫీసర్లు, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈఈ రాజ్‌కుమార్, మేనేజర్ ఈ.మంజులత, టీపీఎస్ జీ.వాణి, ఆర్ఐకే శివకుమార్, టీఎంసీ ఎస్.శ్రీలత, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

- ఎంఈఓ వెంకటయ్య గౌడ్
- జినుగుర్తి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్ 04)ః ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధనతో పాటు పౌష్టిక ఆహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఎంఈఓ వెంకటయ్య గౌడ్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం తాండూరు మండల పరిధిలోని జినుగుర్తి ప్రభుత్వ పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఉదయం 9గంటలకు సందర్శించి పాఠశాల అసెంబ్లీలో పాల్గొని ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి,పాఠశాల అభివృద్ధికి పలు సూచనలు చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయా తరగతుల విద్యార్థుల వద్దకు వెళ్లి పాఠ్యాంశాలను చదివించారు. ఎప్పటి పాఠ్యాంశాలను అప్పుడే చదివితే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు.

మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం బాగుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగప్ప పాల్గొన్నారు.



# చట్టాలపై విద్యార్థులకు అవగాహన




దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 04)ః దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ కిష్టాపూర్ పాఠశాలలో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇన్చార్జ్ నర్సింలు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, డయల్ 100, షీ టీం నెంబర్ 181, సీసీ కెమెరాలు, బాల్యవివాహాలు,బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్,మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ లో మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ క్రైమ్ నెంబర్ 1930 పై అవగాహన, ఫోక్సో, నిర్భయ కేసులపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ కళాబృందం ఇంచార్జ్ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య, అధ్యాపక బృందం, సిటీసీ సభ్యులు శోభారాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# 6 నుండి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- 75 ప్రశ్నలతో కుటుంబ సర్వే
- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి,మండల ప్రత్యేక అధికారి ఎంఏ సత్తార్
- ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం



శిక్షణలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి సత్తార్.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్ 04)ః ఈ నెల 6 నుండి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి,మండల ప్రత్యేక అధికారి ఎం ఏ సత్తార్ తెలిపారు. సోమవారం తాండూరు మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి కుల, రాజకీయ, సమాచార సేకరణ పై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....

సర్వేలో మొత్తం 75 ప్రశ్నలు ఉంటాయని,వీటి నుంచి సమాచారం సేకరించాలన్నారు. ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు ఉండగా, మరో 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయన్నారు. మొత్తం రెండు పార్టులు అంటే పార్టు-1, పార్టు-2గా ఉండి ఎనిమిది పేజీల్లో సమాచారం ఉంటుందని ఆయన తెలిపారు. పార్టు-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు ఉంటాయని,అంటే సాధారణ, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, రాజకీయ సమాచారం సేకరించాలన్నారు. పార్టు-2లో కుటుంబ వివరాలను సేకరించాలని, ఇందులో మొత్తం 17 ప్రశ్నల్లో ఏడు ప్రధాన ప్రశ్నలు ఉండగా, మిగిలినవి అనుబంధ ప్రశ్నలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వ ప్రసాద్, ఎంఈఓ వెంకటయ్య గౌడ్, ఎస్ఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగప్ప, జైపాల్ రెడ్డి, నర్సిరెడ్డి,పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# డిఎం ఎచ్ఓను సన్మానించిన యాదయ్య గౌడ్



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 04)ః వికారాబాద్ జిల్లా వైద్యా ఆరోగ్య అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వెంకటరవణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ జీవ రాజులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, దోమ మండల వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్ సోమవారం జిల్లా కేంద్రంలో గల అయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్యం ప్రతి పేదవాడికి అందుబాటులో ఉండే విధంగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇలాంటి సందర్భంలో వైద్యం పేరిటా అక్రమాలకు పాల్పడకుండా చూసుకోవాలని డీఎంహెచ్ఓ కోరారు.

# ప్రభుత్వ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి




కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్, పీఏసీఎస్ చైర్మన్ తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 4): ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వ మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బీ.విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త అన్నారు. సోమవారం కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ రకం 2320, బీ గ్రేడ్ రకం 2300, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో ఎంపీడీవో ఉషశ్రీ, ఏపీయం వెంకన్న, వీవోఏలు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగ్‌లు అందజేత



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 04)ః స్వచ్ఛంద సంస్థలు తోడ్పాటు విద్యార్థులలో ఉత్సాహాన్ని కలిగిస్తుందని మండల విద్యాధికారి వెంకట్ అన్నారు. సోమవారం నాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెద్దతాండలో అంకిత ఫౌండేషన్ వారు పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తున్నదని, ఈ మధ్య కాలంలో జరిగిన నియామకాల్లో ప్రభుత్వ విద్యార్థులే సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య మాట్లాడుతూ విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. అంకిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రకాష్ మాట్లాడుతూ పేద విద్యార్థులు బాగా చదువుకొని అభివృద్ధి చెందాలనే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ ,ఉపాధ్యాయులు కిరణ్,జ్యోతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బుజ్జిబాయి, ఏం ఆర్ సి సిబ్బంది జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, గ్రామ పెద్దలు శంకర్,హర్య విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌లు అరెస్టు

- సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- కె రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 04)ః పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం రాష్ట్ర సర్పంచుల సంగం పిలుపుకు హైద్రాబాద్ వెళ్లకుండా దోమ మండల పరిది లోని పలువురు సర్పంచ్ లు కృష్ణ, దొడ్ల దొడ్ల అంజయ్య,ను దోమ పోలీస్ లు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు అక్కడ కాసేపు ఉంచికొని వదిలి పెట్టారు. పెండింగ్ బిల్లులు రిలీజ్ చేయండి సర్పంచుల నేత రాజిరెడ్డి గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు తమ పదవి కాలంలో అప్పులు చేసి అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులను ప్రభుత్వం రిలీజ్ చేసి అప్పుల పాలు అయినా సర్పంచులను ఆదుకోవాలని దోమ మండల సర్పంచ్ ల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచ్ లకు బకాయిలను విడతల వారీగా చెల్లించాలని ఇటీవల రాష్ట్ర అత్యున్నత నాయస్థానం కూడా తీర్పు చెప్పిన విషయాన్నీ రాజిరెడ్డి గుర్తు చేసారు. రాష్ట్ర రాజధానిలో నిరసన కార్యక్రమాలు అడ్డుకుంటున్న ప్రభుత్వం బకాయిలను కొంత కొంత మేరకు ప్రతి నెల విడుదల చేయాలనీ రాజిరెడ్డి సూచించారు. చాలా మంది సర్పంచ్ సోదరులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కొత్తగా ఏర్పడ్డ పంచాయతీల సర్పంచుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు.

# సమాజహితానికి పాటుపడేవారికి శివానుగ్రహం సిద్ధిస్తుంది

– అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 04): సమాజహితానికి పాటుపడేవారికి శివానుగ్రహం తప్పక సిద్ధిస్తుందని అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి అన్నారు. భక్తిభావాలు, దైవ చింతనలు సమాజంలో శాంతి వెల్లివిరిసేందుకు ఎంతగానో దోహదపడతాయని, ప్రతి ఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. కార్తీక మాస తొలి సోమవారాన్ని పురస్కరించుకొని మాడ్గుల మండలం పెద్దమాడ్గుల సమీపంలోని స్వయంభూ శివాలయంలో మాడ్గుల తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని శరత్‌రెడ్డి, సూధిని కొదండ వెంకట్‌రెడ్డిలతో కలిసి స్వయంభూ శివాలయంలో అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, వైస్ చైర్మన్ మనోహర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకరించి పాడిపంటలతో రైతులు, ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, పారిజాతమ్మ దంపతులు, వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, వసుంధరమ్మ దంపతులు పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రావణ్‌రెడ్డి, అన్నెపాక విజయ్, భక్తులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ముందుకు అరెస్టు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు04) : పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను ముందస్తుగా పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. సోమవారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులను పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై వారు తీవ్రంగా స్పందించారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనందున అప్పులు చేసి మరీ గ్రామాల అభివృద్ధికి కృషి చేశామని, ఇందుకు గాను తమకు దక్కిన గౌరవం ఇదేనా అని వారు ప్రశ్నించారు. ఎంతో కాలంగా చేసిన పనికి బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు చెల్లించాలనే డిమాండ్‌తో సీఎం ఇంటి ముట్టడికి పిలుపునిచ్చారని తెలిపారు. శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఇలా నిర్భంధాలు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించిన వారిలో మాజీ సర్పంచులు శ్రీశైలం యాదవ్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, నర్సింలు, లక్ష్మణ్ నాయక్, రాములు నాయక్, శివజ్యోతి, మాధవి రంగయ్య, తదితరులు ఉన్నారు.

అరెస్టు అప్రజాస్వామికం – మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

మాజీ సర్పంచులను పోలీస్‌స్టేషన్‌కు తరలించడం అప్రజాస్వామికమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. పోలీసులు అరెస్టు చేసిన మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని, వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని తెలిపారు.

# బీజేఎంసీ మొదటి వార్డులో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## – కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 04) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో ఒకటవ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు. వార్డులో కనీస మౌలిక సదుపాయాల కల్పనే తన ధ్యేయంగా వివరించారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు సుబ్రహ్మణ్యం కాలనీలో రూ. 18.5 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లోని మొదటి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నానని తెలిపారు. ప్రతి పనిని దశలవారిగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీనియర్ నాయకులు బత్తుల నరేందర్, అధ్యక్షుడు రమేష్ మంద, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, ఉపాధ్యక్షుడు కొండల్‌రావు, సంయుక్త కార్యదర్శి పద్మారెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, ఫణికుమార్, బీ.కిషోర్, ఏ.మురళి, రాజేష్ ఖన్నా, వై.సురేందర్, ఏ.అరుణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కోసం జెసిబిని పంపించండి

★మున్సిపల్ కమిషనర్ కు సబితా ఇంద్రారెడ్డి కాలనీవాసుల విజ్ఞప్తి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 04):తమ సొంత నిధులతో మట్టి రోడ్డు వేసుకున్నామని,ఆ రోడ్డును శుభ్రంగా చేసే విధంగా జెసిబిని పంపాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ ను సబితా ఇంద్రారెడ్డి కాలనీవాసులు కోరారు. జల్ పల్లి మున్సిపాలిటీ సబితా ఇంద్రారెడ్డి కాలనీవాసులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు షేక్ అఫ్జల్ తో కలిసి సోమవారం జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్ రామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, సేవాలాల్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ మేరకు తమ కాలనీలో గల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కమిషనర్ ను కోరుతూ, వినతి పత్రం అందజేశారు.సబితా ఇంద్రారెడ్డి కాలనీలో ప్రధానంగా రోడ్డు సమస్యతో గత రెండు సంవత్సరాలుగా ముత్యాలమ్మ ఆలయము నుండి మొదలుకొని సబితా ఇంద్రారెడ్డి కాలనీ చివరి వరకు గుంతల రోడ్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అందుకుగాను తమ కాలనీ ప్రజలతో కలిసి తమ సొంత నిధులతో మట్టి రోడ్డు వేసుకున్నామని, అందుకోసం మున్సిపల్ ఆఫీసు నుండి జెసిబి ని పంపించి రోడ్డును శుభ్రం చేసే విధంగా కృషి చేయాలని కమిషనర్ వెంకట్ రామ్ ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ. రోడ్డు కోసం తమ వంతు కృషి చేస్తామని, జెసిబి ని కూడా పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి కాలనీ బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ నాయక్, వెంకటేష్, శ్రీనివాస్ సాగర్, శేఖర్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

# గుండెపోటుకు గురై గౌడ సంఘం మండల కోశాధికారి మృతి

★నివాళులర్పించి కుటుంబీకులకు రూ.70వేల ఆర్థిక సహాయం అందజేసిన గౌడ సంక్షేమ సంఘం నేతలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గౌడసంక్షేమ సంఘం మండల కోశాధికారి కేశమోని బాలయ్యగౌడ్ గుండెపోటుకు గురై ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు సోమవారం బ్రాహ్మణపల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్, మాడ్గుల తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్, సీనియర్ నాయకులు చింతపల్లి వెంకటయ్యగౌడ్, పాలకూర్ల రాజుగౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై బాలయ్యగౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన 70వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాలయ్యగౌడ్ కుటుంబీకులకు అందజేసి అధైర్యపడవద్దని, అండగా గౌడసంక్షేమ సంఘం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం నాయకులు పాలకూర్ల యాదయ్య గౌడ్, గౌని యాదయ్య గౌడ్, గౌని నర్సింహ్మాగౌడ్, గజ్జె వెంకటేష్ గౌడ్, కేశమోని శ్రీనివాస్ గౌడ్, జెల్ల యాదయ్య గౌడ్, జెల్ల తిరుపతయ్య గౌడ్, కేశమోని గణేష్ గౌడ్, గౌని వేణుగౌడ్, జెల్ల శ్రీనివాస్ గౌడ్, కేశమోని వెంకటేష్ గౌడ్, కేశమోని తిరుపతి గౌడ్,తానేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేద్దాం

కాంగ్రెస్ నాయకులు

కెఎల్ఆర్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (నవంబరు 4): తెలంగాణలో జరగనున్న కులగణన సర్వేకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు హైదరాబాద్ రానున్న సందర్భంగా ఈ పర్యటనను విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సోమవారం క్యాంపు కార్యాయలంలో కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సంతర్భంగా ఆయన మాట్లా డుతూ.. రాహుల్ గాంధీ బోయిన్ పల్లిలోని ఇందిరాగాంధీ ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు కులగణన సదస్సులో పాల్గొటారని వారికి ఘన స్వాగతం పలికేందుకు బేగంపేట విమానాశ్రయానికి తరలివెళ్దామని అన్నారు. మధ్యాహ్నం 1గంటలకు పార్టీ శ్రేణులు తుక్కుగూడ కెఎల్ఆర్ కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకోని అక్కడ నుండి బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు భారీ కాన్వాయ్ గా తరలి వెళ్లి మన నేతకు స్వాగతం పలుకుదామని తెలిపారు.

# క్రీడాప్రాధికారత సంస్థ చైర్మెన్‌ను కలిసిన చేవెళ్ల నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 4) :తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికారత సంస్థ చైర్మెన్ శివసేనారెడ్డిని సోమవారం నగరంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం యువజన అధ్యక్షులు గుడుపల్లి పెంటారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సుశాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు బీర్ల గణేష్‌యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. చేవెళ్లలో క్రీడాకారులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి యువతను ప్రోత్సహించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా శివసేనారెడ్డి సానుకూలంగా స్పందించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నిర్వహించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్ 04):సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు.సోమవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఉపాధ్యాయులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎన్యుమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాల న్నారు. సర్వే నిర్వహించే క్రమంలో ఎన్యుమరేటర్లు సున్నితంగా ప్రవర్తించాలని ఆయన తెలిపారు.ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ఇంటి యజమాని తెలిపిన వివరాలను మాత్రమే తీసుకోవాలని తెలిపారు.ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా పొందుపరచాలని ఆయన సూచించారు.ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## ఎన్యూమరేటర్‌లకు అవగాహన కల్పించిన అధికారులు



సర్వేపై ఎన్యూమరేటర్లకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 4): సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్‌లకు సర్వేపై అవగాహన కల్పించారు. ఈ నెల 5న ప్రతీ ఇంటికి డోర్ స్టిక్కర్‌లు వేయాలని, 6 నుంచి సర్వే చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. సర్వే ఫారంలో మొత్తం 56 అంశాలు పొందుపర్చాల్సి ఉంటుందని, ఎలాంటి తప్పులకు తావు లేకుండా సర్వే చేపట్టాల్సిన బాధ్యత ఎన్యూమరేటర్‌లతో పాటు సూపర్‌వైజర్‌లకు ఉంటుందని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్‌లు, వీవోఏ బుక్ కీపర్‌లు, ఆశా కార్యకర్తలను ఎన్యూమరేటర్ లుగా, వ్యవసాయ శాఖ ఏఈవోలు, సీనియర్ అసిస్టెంట్‌లు, ఆర్ఐలు సూపర్‌వైజర్ లుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఎన్యూమరేటర్‌లను పర్యవేక్షించడంతో పాటు ఇంటింటి సర్వేను పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్యూమరేటర్‌లు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం...

● ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి ● తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ● బషీరాబాద్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

బషీరాబాద్,మేజర్‌న్యూస్( నవంబర్ 04):రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కారు పనిచేస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నవాంద్గీ ఆధ్వర్యంలో బషీరాబాద్ మండలం పరిధిలోని కాసింపూర్ వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.ఏ గ్రేడ్ ధ్యానానికి రూ.2320, బీ గ్రేడ్ రూ.2300 చొప్పున మద్దతు ధర అందిస్తుందన్నారు.బోనస్ 500 ఇవ్వడం రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దళారులకు రైతులు ధాన్యం విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి , అశోక్ చంద్ర గౌతం, డి సి ఓ నాగ లింగ చారి, సొసైటీ డిస్టిక్ సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ అలీ,మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శంకరప్ప, మాజీ సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,సీనియర్ నాయకులు రాము నాయక్,తదితరులు పాల్గొన్నారు.



వరి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

# పందుల బెడదను నివారించాలని వినతి



మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న తెలంగ్‌వాడి కాలనీవాసులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 4): పందుల బెడదను నివారించాలని కొడంగల్ మున్సిపల్ పరిధిలోని తెలంగ్‌వాడి కాలనీవాసులు కోరారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బలరాంనాయక్‌కు వారు వినతి పత్రం అందించారు. కాలనీలో పందుల స్వైర విహారంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. పందుల బెడద అధికంగా ఉండటంతో ఇళ్లలోకి పందులు ప్రవేశిస్తున్నాయన్నారు. ఈ విషయంపై పందుల యజమానులకు పలుమార్లు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాలనీలో పందులతో దోమలు ఎక్కువై, పారిశుధ్యం లోపించి రోగాల బారిన పడుతున్నామన్నారు. పందుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు లచ్చప్ప, గోపి, చిన్నయ్య, వెంకటప్ప, సాయిలు, కొండప్ప, బల్‌రాం, మోహన్, ఎల్లప్ప, భీములు, మొగులప్ప, వెంకటప్ప, శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 04)ః

దోమ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామం నుండి దోమ మండల కేంద్రానికి వెళ్లే దారి గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారిన సందర్భంలో రైతులకు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు, ఆసుపత్రికి వెళ్లే బాలింతలకు, వృద్ధులకు, చాలా ఇబ్బందులకు గురైన సందర్భంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన చెంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ తనయుడు రాఘవేందర్ రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సోమవారం నాడు ఉదయం లింగన్ పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి చర్చించి ప్రస్తుతానికి తన సొంత ఖర్చులతో జెసిపితో గుంతలు పూడ్చే కార్యక్రమం, మరమ్మతులు చేపట్టారు. కాంగ్రెస్ కార్యక్రమంలో మాజీ సర్పంచ్చల్ల వెంకట్ రాణి, నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలు అందరు

# క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలి

● డాక్టర్ వెన్నె ఈశ్వరప్ప



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 04)ః వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దోమ మండల పరిధిలోని మోత్కూర్, దాదాపూర్ గ్రామాలలో సభ్యత్వ నమోదు చేయాలని అలాగే తమ రిఫరల్ ద్వారా వందమందిని చేసిన వారు క్రియాశీల సభ్యత్వం ఎలా తీసుకోవాలో వాళ్లకు చూపి ంచారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ,జిల్లా ఇన్చార్జి భాను ప్రకాష్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్ దోమ మండల అధ్యక్షులు అనంతయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మహేష్ మరియు నరసింహులు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గోవర్ధన్, సీనియర్ నాయకులు దోమ నర్సిములు, చెంద్రలింగం, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి దయార మాజీ సర్పంచ్

# గంగి మల్లేష్‌కు డాక్టరేట్ ప్రదానం




.డాక్టరేట్ అందుకుంటున్న రాంపల్లి దాయర మాజీ సర్పంచ్ గంగి మల్లేశ్.

కీసర,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ బషీర్ బాగ్ తన సేవలు గుర్తించి డాక్టరేట్ ప్రదా నం చేసిన గాడ్ సన్ హోలీ స్పిరిట్ తియోలాజికల్ అకాడమీ సంస్థ అని రాంపల్లి దయార మాజీ సర్పంచ్ గంగి మల్లేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంగి మల్లేశ్ మాట్లాడుతూ తాను చేస్తున్న ప్రజా సేవను గుర్తించి గౌరవ ప్రథమైన డాక్టరేట్ తనకు రావడం గర్వంగ ఉందన్నారు. గతంలో రాంపల్లిదాయర సర్పంచ్‌గా పని చేయడం, అందరికి అందుబాటులో వుంటు నిరంతరం సేవలు చేయడంతో పాటు కరోనా లాంటి కష్టకాలంలో ఎంతో కృషిచేశానని అందుకు స్పిరిట్ తియోలాజికల్ అకాడమి సంస్థ మంచి మనసున్న మనిషిగా గుర్తించి డాక్టరేట్ ఇచ్చి సత్కారించిందన్నారు. నేను చిన్నతనం నుంచే కష్టాలు పడి పైకి వచ్చానని, నాకు కష్టం విలువ ఆకలి విలువ తెలిసిన వాడినన్నారు. ఈ డాక్టరేట్‌కు తనను ఎంపిక చేసి ఇవ్వడంతో నాపై మరింత బాధ్యత పెరిగిందని మరింత సేవ చేసేందుకు నేను కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ వర ప్రసాద్, అబ్దుల్ రహమాన్, స్టివెన్ రాజు, శ్రీకాంత్, అభిషేక్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## ● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్ 04):గ్రూప్-3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో గ్రూప్-3 పరీక్షకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహించేందుకు 31 కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. వికారాబాద్ లో 20, తాండూర్ లో జూ1 పరీక్ష కేంద్రాలలో మొత్తం 10,196 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు ఆయన తెలిపారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్ లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకు వెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట ఏర్పాట్లను చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశ అనంతరం జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయంలోని పరీక్ష పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమును అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేంద్ర కుమార్, అసిస్టెంట్ రీజినల్ కోఆర్డినేటర్లు అరవింద్ రెడ్డి సుధీర్, కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ లు పాల్గొన్నారు.


ఎస్పీ ఆఫీస్‌లో స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్.

# మేడ్చల్ మల్కాజ్గిరి ప్రజావాణి 59 ఫిర్యాదుల స్వీకరణ

## ● తక్షణ పరిష్కారంపై ఆదేశాలు ● పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్‌లు విజయేందర్ రెడ్డి, రాధికా గుప్తా


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 04): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి మరియు రాధికా గుప్తా 59 ఫిర్యాదులను స్వీకరించారు. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు అందించే వినతులపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే, చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

## ● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
## ● ప్రజావాణి కి 132 దరఖాస్తులు


ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపుకలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 04): ప్రజావాణి దరఖాస్తుల ను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను ఆయన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్,వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్రలతో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (132) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో సత్వరమే పరిష్కరించాలని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

## ● పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్


ప్రజావాణిలో పిర్యాదులను స్వీకరిస్తున్న మేయర్ అమర్ సింగ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 04):

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి పిర్యాదు పత్రాలను మేయర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 15 ధరఖాస్తులు అందాయని మున్సిపల్ అధికారులు తెలిపారు.ప్రజావాణిలో ప్రజలనుండి అందే వినతి పత్రాలను సత్వరమే పరిష్కారం దిశగా పనిచేయాలని మేయర్ అమర్ సింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ జి. సాయినాథ్ గౌడ్, రెవెన్యూఅ ధికారి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంతోషంగా ఉంటే.. దేశం సంతోషంగా ఉంటుంది

## ▶▶ పత్తి కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగొద్దు : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు04) : దేశంలో రైతు సంతోషంగా ఉన్నప్పుడే అన్ని రంగాల వారు సంతోషంగా ఉంటారని, అలాంటి రైతులకు ఇబ్బంది కలగకుండా ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు పోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం చిల్కమర్రి గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాధార పరిస్థితుల కారణంగా ఈ ఏడాది షాద్‌నగర్ ప్రాంతంలో పత్తి రైతులు ఇబ్బందులకు గురైన మాట వాస్తవమేనన్నారు. పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తిని సేకరిస్తున్నట్లు తెలిపారు. సీసీఐ నిబంధనల ప్రకారం పత్తిలో తేమశాతాన్ని బట్టి ధర నిర్ణయిస్తారని, ఈ విషయాన్ని రైతులు అర్థం చేసుకోవాలన్నారు. వ్యవసాయాధికారులు రైతులకు ఈ విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సంబంధించి ఏవైనా టెక్నికల్ సమస్యలు ఎదురైనా వాటిని పెద్దగా పట్టించుకోకుండా రైతులకు న్యాయం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వారేనని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్థంబాలపై కేబుళ్లు...

## పట్టించుకొని అధికారులపై నాయకులు సంగం శ్రీకాంత్ ఆగ్రహం..






మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 04): మణికొండ మున్సిపల్‌లోని రహాదారులలో ఉన్న విద్యుత్ స్థంబాలకు ఇరువైపుల ఉన్న కేబుల్ టివి, ఇంటర్‌నెట్, టెలిఫోన్ వైర్లు ప్రమాధకరంగా మారాయని మున్సిపల్ సినియర్ నాయకులు సంగం శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక స్థంబానికి 20 నుండి 30వరసలతో కూడిన కేబుల్ వైర్లు వేలాడుతున్నాయని అవి తెగి రోడ్డు మీద పడడంతో వాహనదారులకు తగిలి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం గాలి దూమారానికి కేబుల్స్ తేది వాహనాలపై పడడంతో యాక్సిడెంట్స్ అవుతున్నాయని అన్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం మంచిది కాదని ఈ కేబుల్ వైర్లపై పలు కంపెనీలపై చర్యలు తీసుకొవాలని అన్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని కేబుల్ వైర్ల ప్రమాదకరస్థితిని మార్చాలని అన్నారు. పరిష్కారం అయ్యే వరకు వీటిపై పోరాటం జరుగుతూనే ఉంటుందని అన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ఎయిడ్స్, క్షయ, సుఖ రోగాలపై అవగాహన సదస్సు




విద్యార్థులకు సుఖవ్యాధులపై అవగాహన కల్పిస్తున్న మేడ్చల్ జిల్లా కోఆర్డినేటర్ టి. రామిరెడ్డి.

కీసర,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రభుత్వ ఆదేశాల మేరకు కీసరగుట్ట గురుకుల జూనియర్ కళాశాల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్, క్షయ వ్యాది మరియు సుఖవ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది. వై.ఆర్.జి కేర్ స్వచ్ఛంద సంస్థ, లింకు వర్కర్ స్కీం ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హెచ్ఐవి (ఎయిడ్స్ ),క్షయ వ్యాధి,సుఖ వ్యాధులు మరియు ఆరోగ్య విషయాల పైన పూర్తి అవగాహన కల్పించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కోఆర్డినేటర్ టి. రామిరెడ్డి సారథ్యంలో జరిగిన ఈ సదస్సులో విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిఒక్కరికి ఆరోగ్యపరమైన అనేక అంశాలను వివరించారు. హెచ్ఐవి ఎలా వస్తుంది? ఎలా రాదు? రాకుండా తీసుకోవాల్సిన విషయాల గురించి తెలుపుతూనేప్రతి ఒక్కళ్ళు పెళ్ళికి ముందు కానీ తర్వాత కానీ ఎవరు తెలియని వ్యక్తులతో అక్రమ సంబంధాలు, లైంగిక సంబంధాలు పెట్టుకోకూడదని సూచించారు. ఎయిడ్స్ వచ్చిన వ్యక్తిని కలిసిన, అతనితో మాట్లాడిన, కలిసి భోజనం చేసిన వ్యాధి ఎవరికి సోకదని కేవలం శారీరక సంబంధాల వలన మాత్రమే వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఇక క్షయ వ్యాధి అంటువ్యాధి అని మనలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే వేరే వాళ్ళు తగ్గినా తుమ్మిన మనకి వచ్చే అవకాశం ఉన్నదని తెలుపుతూనే క్షయ వ్యాధికి పూర్తిగా మందులు ఉన్నాయని అధైర్యపడకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా తగ్గిపోతుందని సూచించారు. కార్యక్రమంలో దాదాపుగా 110 మంది విద్యార్థినులు, ప్రిన్సిపాల్,లింక్ వర్కర్ రాణి పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 04): సీఎంరిలీఫ్‌ఫండ్‌నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో కటిక రమేష్ కు 24వేలు, పోట్టిగడ్డ తండాకు చెందిన విస్లావత్ లలితకు 18వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గ్రామ అధ్యక్షుడు షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సోషల్ మీడియా ఇంచార్జ్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండా బాలకృష్ణయ్య, అంబాజీ రావు, చంద్రయ్య, తులసి నాయక్, ఉమ్లానాయక్, మేగ్యనాయక్, రాజు నాయక్, శ్రీను నాయక్, గడ్డం రాములు, చిన్న పులింగ వెంకటేష్, బ్యాటరీ శ్రీనివాస్, ముసలి అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

● జిల్లా విద్యుత్ కార్మికులు




వినతిపత్రం అందజేస్తున్న విద్యుత్ కార్మికులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్ 04): విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం వికారాబాద్ జిల్లా విద్యుత్ కార్మికులు హెచ్ 82 సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయంలో డీఈ టెక్నికాల్ సూర్యనాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత కొన్ని నెలల నుండి అనేక సమస్యలను ఎదురుకుంటున్న ఆర్టిసన్ కార్మికులకు శారిరకంగా మానసింకంగా ఉద్యోగ రిత్య బాధపడుతూ విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సబ్ స్టేషన్ లో ఇద్దరు ఉన్న దగ్గర వెంటనే మూడవ ఆపరేటర్ నియమించాలని పోల్ టు పోల్ ఆర్టిజన్స్ కార్మికుల పని భారం తగ్గించాలని వారు కోరారు. జిల్లాలో ఉన్న సబ్ స్టేషన్స్ అన్నింటిని మెయింటేన్స్ చేయాలన్నారు. సబ్ స్టేషన్‌లలో యాడ్ లో లైట్లు, నీటి సదుపాయం కల్పించాలన్నారు.ప్రతి సబ్ స్టేషన్‌లో నాలుగవ ఆపరేటర్ ను నియమించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ ఆర్టిసన్ కార్మికులకు కొత్త ఐడి కార్డులని అందజేయాలన్నారు.యూనియన్ బ్యాంకు ద్వారా జరిగిన ఒప్పందన్ని మన జిల్లాలో త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్తమలో హెచ్ 82 నాయకులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

● పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడురు మేజర్ న్యూస్ (నవంబర్ 04): దళారులను నమ్మి పత్తి రైతులు మోసపోవద్దని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని సోమన్గుర్తి, రాకంచెర్ల, కండ్లపల్లి కాటన్ మిల్లులలో స్థానిక నాయకులతో కలిసి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు మాజీ సర్పంచ్ పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, లక్ష్మణ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కాటం రామచంద్రయ్య, అబ్బాస్ఖాన్ భాస్కర్ యువ నాయకులుమొయిన్ ఆలీ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో శివ నామ స్మరణం



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): కార్తీక మాస తొలి సోమవారం పర్వదిన సందర్బంగా దోమ మండల కేంద్రంలో శివాలయాలు భక్తులతో పోటేత్తాయి. బ్రహ్మ ముహూర్తసమయంలో భక్తులు కార్తీక స్నానం ఆచరించి శివాలయాలలో ఆ పరమ శివుడికి అభిషేకాలు నిర్వహించారు. పర్వదిన సందర్బంగా మండల కేంద్రంలోని కోట్ల యాదయ్య గౌడ్ ఇంట్లో అర్చకులు రాఘవేందర్ రావ్ ఆధ్వర్యంలో గణపతి, నవగ్రహ పూజ,శివుడికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈడిగి రమేష్ గౌడ్, భక్తులు బస్వరాజ్, బాలరాజ్,నర్సిములు, బుగ్గయ్య,శివ భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఆంజనేయులును సన్మానించిన మిత్రులు



ఆంజనేయులును సన్మానిస్తున్న స్నేహితులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 04)కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజును 1996-98 ఇంటర్మీడియట్ బ్యాచ్‌కి చెందిన స్నేహితులు ఆదివారం రాత్రి తన వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోటి స్నేహితులు మాట్లాడుతూ... చిన్నతనం నుండే ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొనసాగుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికవ్వడం అభినందనీయం అన్నారు. తోటి స్నేహితులకు ఆదర్శంగా నిలిచావని అన్నారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ... నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అభినందనలు తెలిపేందుకు వచ్చిన తోటి స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు వెంకటేష్ గౌడ్, మీర్ ఉస్మాన్ అలీ, యువీస్ ఖాన్, మోహన్, జమీల్, వీరారెడ్డి, కృష్ణయ్య, సాయి, సతీష్, వెంకటేష్ పెంటయ్య, శ్రీనివాస్, గౌస్, వెంకటేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

● కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 04)విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వైద్య బృందం విద్యార్థులకు కంటి పరిక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు మాత్రలు అందించారు. ఈ సందర్భంగా దేవి కిషన్ మాట్లాడుతూ... విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి జవహర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

● ఎంపీడీవో మహేష్ బాబు




దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): రైతు వేదిక నందు సమగ్ర కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమందోమ మండలంలోని ఉపాధ్యాయులను ఎన్నరేటర్లుగా నియమించి వారికిసోమవారం నాడు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు 94 మంది ఎన్మారేటర్లుగా 31 మంది రిజర్వ్ సిబ్బందిగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 11 మంది సూపర్వైజర్లుగా శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ బాబు, తాసిల్దార్ పురుషోత్తం, ఎంఈఓ వెంకట్ నాయక్, ఎంపీఓ సోమలింగం, ఏవో ప్రభాకర్, ఏపీవో దస్తయ్య, ఉప తాసిల్దార్ నర్సింలు, ఆర్ ఐ లు రామ్ చందర్ రావు, సుదర్శన్, ఉపాధ్యాయులు తదితరులు పాలుగోన్నారు.



# యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలి

**★ఎంబిబిఎస్ సీటు సాధించిన గిరిజన విద్యార్థిని సత్కరించి అభినందించిన ఎస్.ఐ వెంకటేష్**




ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 04): విద్యార్థులు, యువతీ, యువకులు ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటిని సాధించేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ కోరారు. పేదరికం ప్రతిభకు అడ్డుకారాదని, చిన్నతనం నుండే క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు ఉన్నత స్థాయిలకు చేరుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డతాండకు చెందిన వడ్త్యావత్ విఖిల్ హైద్రాబాద్ హయత్‌నగర్‌లోని టిటిడబ్లు పివిటిజి బాలుర ప్రభుత్వ కళాశాలలో చదువుతూ ఈ యేడాది జూన్‌లో వెలువడ్డ ఫలితాల్లో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ సోమవారం ఏఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, పోలీసు ఉద్యోగులు రవినాయక్ తదితరులతో కలిసి విద్యార్థి విఖిల్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అదేవిధంగా కష్టపడి చదువుకొని మెడిసిన్ సీటు సాధించడం పట్ల విఖిల్‌ను మేడిగడ్డతాండ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ రాష్ట్ర నేత ఆర్థిక సహాయం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని నవచైతన్య కాలనికి చెందిన జంతుక బక్కమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం రాత్రి మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య స్థానిక నాయకులతో కలిసి బక్కమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబీకులను పరామర్శించి వ్యక్తిగతంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఒగ్గు మహేష్, కాలనీవాసులు జంతుక బలరాం , జంతుక బిక్షపతి, జంతుక అశోక్ తదితరులు ఉన్నారు.

## నిజాయితీని చాటుకున్న క్యాబ్ డ్రైవర్ కొప్పు శ్రీకాంత్

**★అమెరికా వెళ్ళాల్సిన విదేశీప్రయాణీకుడు తన కారులో మర్చిపోయిన రూ.2లక్షల విలువగల ఐ ఫోన్‌ను తిరిగి అప్పగించిన క్యాబ్ డ్రైవర్**

**★అభినందించిన ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, కస్టమర్, తోటి క్యాబ్ డ్రైవర్లు, గ్రామస్థులు**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కొప్పు సాయిలు, కొప్పు పుల్లమ్మ దంపతుల కుమారుడు కొప్పు శ్రీకాంత్ హైద్రాబాద్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. కాగా ఇటీవలే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుండి విమానంలో అమెరికాకి వెళ్ళడానికి ఒక విదేశీ కస్టమర్ శ్రీకాంత్ కార్‌ను బుక్ చేసుకొని ఫైనాన్షియల్ జిల్లా నుండి శంషాబాద్ విమానశ్రయానికి చేరుకొని విమానం మిస్ అవుతుందేమో నన్న తొందరలో శ్రీకాంత్ కార్‌లో 2లక్షల రూపాయల విలువైన ఐ ఫోన్ 15 ప్రో మ్యాక్స్ ఫోన్‌ను కారులోనే మర్చిపోయాడు. దీంతో తన కారులో కస్టమర్ ఫోన్ మర్చిపోయినట్లు గుర్తించిన కొప్పు శ్రీకాంత్ వెంటనే ఎయిర్‌పోర్ట్ లోపలికి వెళ్ళి సదరు విదేశీ కస్టమర్‌కు ఫోన్‌ను అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. వంద రూపాయలు దొరికితే తిరిగి ఇవ్వని ఈ రోజుల్లో ఏకంగా 2 లక్షల రూపాయల విలువైన ఫోన్ దొరికితే తిరిగి కస్టమర్‌కి ఇచ్చిన కొప్పు శ్రీకాంత్‌ను ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, తోటి క్యాబ్ డ్రైవర్లు, చింతలపల్లి గ్రామస్తులు శ్రీకాంత్‌ను అభినందనలతో ముంచెత్తారు. విలువైన తన ఫోన్‌ను నిజాయితీగా తిరిగి అప్పగించిన క్యాబ్ డ్రైవర్ శ్రీకాంత్‌కి సదరు విదేశీ కస్టమర్ వెంటనే 10 వేల రూపాయల నగదు బహుమానం అందజేసి కృతజ్ఞతలు తెలిపాడని ఈ సందర్భంగా క్యాబ్ డ్రైవర్ శ్రీకాంత్ వెల్లడించారు.

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాచమల్ల సిద్దేశ్వర్



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 04) : మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ధారావి అసెంబ్లీ నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో ముంబై రీజనల్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్, పార్లమెంట్ సభ్యులు శ్రీమతి వర్షా గైక్వాడ్ మరియు ధారావి కాంగ్రెస్ అభ్యర్థి జ్యోతి గైక్వాడ్ తో కలిసి ఏఐసిసి కోఆర్డినేటర్ దారానికి నియోజకవర్గ రాచమల్ల సిద్దేశ్వర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో బూత్‌ఏజెంట్లు, మహా వికాస్ అగాడి వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణ నను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

**– బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మనోజ్ పండ్ల**



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 04) : సమగ్ర కుల గణన అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మనోజ్ పండ్ల వివరించారు. ఈ నెల 6 వ తేదీ నుంచి కుల గణన సర్వే మొదలు పెట్టనున్నారని తెలిపారు. 136 బీసీ కులాల బిడ్డలు, వారి పేరు చివరి వారి కులాన్ని పొందుపరిచి మన ఇంటివద్దకు వచ్చిన ఎన్యుమరేటర్లకు తెలియజేయాలన్నారు. సామాజిక, విద్య, ఉద్యోగాలతో పాటు ఆర్థిక, రాజకీయ రంగాల్లో మన వాటా మనకు దక్కాలంటే మనం అందరం సమిష్టిగా పోరాడి హ క్కులను, మన వాటాలను దక్కించుకోవాలని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు నవంబర్ 6 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు 15 రోజుల పాటు 33 జిల్లాల్లో కులగణన చైతన్య సదస్సులను నిర్వహించబోతున్నామని తెలియజేశారు. భారతదేశ స్వాతంత్ర్యం పొందిన తర్వాత మొదటిసారిగా సమగ్ర కులగణన జరుగుతుంది కావున అత్యంత ప్రతిష్టాత్మకంగా, శాస్త్రీయంగా, హేతుబద్ధంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని, బీసీ కమిషన్‌ను కోరారు. పట్టణాల నుంచి పల్లెల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# సర్పంచ్‌ల అరెస్టు హేయమైన చర్య

**మాజీ సర్పంచ్ మాసారం చంద్రయ్యగౌడ్**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 4): గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఖర్చుచేసిన సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు ఇవ్వనందుకు నిరసనగా సిఎం ఇంటి ముట్టడికి వెళుతున్న సర్పంచ్‌లను సోమవారం అరెస్టు చేసి స్తానిక పోలీస్ స్టేషన్ లో ఉంచడం హేయమైన చర్య అని మాజీ సర్పంచ్ మాసారం చంద్రయ్యగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం మండల సర్పంచులు మాట్లాడుతూ,ఇదేన ప్రజా పాలన సర్పంచులకు వచ్చే పెండింగ్ బిల్లులను అడిగితే అరెస్టుల అని, ప్రభుత్వానికి వచ్చే ఖజానా ఎక్కడికి పోతుందిఅని,దాదాపు 2500 నుండి 3000 వేల కోట్ల పెండింగ్ బిల్లులు గ్రామ పంచాయతీలకు రావాలని, వాటిని విడుదల చేయకుండా అక్రమంగా అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లలో ఉంచడం తుగ్లక్ పాలనకు నిదర్శనమని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వం గురి కాక తప్పదని , ఇప్పటికైనా ప్రభుత్వం సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, లేనిచో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను జరగబోనివ్వమని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది... అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లు కర్రోళ్ల ప్రియాంక రాజేష్, కాసుల సురేష్, బుగ్గని శంకర్, సర్పంచులు నాయకులు శ్రీరాములు తదితరులు

## పెద్దకుర్మ బన్నె బీరయ్యకు తాజా మాజీ జడ్‌పిటిసి ఘన నివాళి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెద్ద కురుమ బన్నె బీరయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి అప్పారెడ్డిపల్లికి చేరుకొని మాజీ సర్పంచ్‌లు తోట చంద్రయ్యయాదవ్, పల్లేటి జంగమ్మయాదయ్య, కాంగ్రెస్ , కురుమసంఘం నాయకులతో కలిసి బీరయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట అప్పారెడ్డిపల్లి తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కాస సత్యనారాయణ కురుమ, పెద్ద కురుమ బన్నె వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు, కురుమసంఘం నాయకులు కాస వెంకటయ్య, జంగయ్య, వెంకటేష్, బన్నె చిన్నయాదయ్య, ఉడుతల యాదయ్యగౌడ్, తోట సంజీవయాదవ్, కాస చంద్రయ్య, కాస శ్రీను గ్రామస్థులు ఉన్నారు.

## నేడు చేవెళ్లలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేధిక –ఏడీఈ రాజేష్‌బాబు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 4) ఃనేడు అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ ఆఫరేషన్ చేవెళ్ల కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేధిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏడీఈ రాజేష్‌బాబు అన్నారు. సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.... విద్యుత్ సమస్యల పరిష్కారానికి కంన్జూమర్, గ్రీవెన్సెస్ కార్యక్రమం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు జరుగుతుందని వెల్లడించారు. ఈకార్యక్రమానికి సీజీఆర్‌ఎఫ్ చైర్‌పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, మెంబర్ కంన్జూమర్ ఎఫైర్స్‌లు హాజరవుతున్నారన్నారు. విద్యుత్ వినియోగదారులు వారి యొక్క ధీర్ఘకాలిక విద్యుత్ సమస్యలతో పాటు బిల్లుల్లో హెచ్చుతగ్గులు విషయంపై సైతం ఫిర్యాదు చేస్తే తగిన పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## పెండింగ్ బిల్లులపై నిలదీస్తే అక్రమ అరెస్టులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**– బిఆర్ఎస్ మండల సీనియర్ నేత వడ్డే బాలయ్య**



కొత్తూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 04): తెలంగాణలో అధికారం చేపట్టి 10 నెలలు గడుస్తున్నా ప్రజలకిచ్చిన హామిల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కొత్తూర్ మండల బిఆర్ఎస్ సీనియర్ నేత వడ్డే బాలయ్య ఆరోపించారు. ఎకరాకు యేడాదికి 15వేల రైతుభరోసా ఇస్తామని కాలయాపన చేస్తున్న ప్రభుత్వం 2లక్షల రూపాయల రుణమాఫీని సైతం అరకొరగా పూర్తిచేసి చేతులు దులుపుకున్నట్లు విమర్శించారు. సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిర్వహించతలపెట్టిన ఛలో హైద్రాబాద్ పోరుబాట కార్యక్రమ నేపథ్యంలో కొత్తూర్ పోలీసులు బిఆర్ఎస్ నేత వడ్డే బాలయ్యను ముందస్తు అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 10నెలలు గడుస్తున్నా నేటికి గ్రామపంచాయతిలు, సర్పంచ్‌లకు రావాల్సిన బకాయి బిల్లులు విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నట్లు మండిపడ్డారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్న సర్పంచ్‌ల వినతిని ముఖ్యమంత్రి పట్టించుకోకుండ ముందస్తుగా పోలీసులతో అక్రమ అరెస్ట్‌లు చేయిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నట్లు విమర్శించారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వడ్డే బాలయ్య డిమాండ్ చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

- దళారులను నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోమర్‌రెడ్డి

యాలాల్ మేజర్ న్యూస్ (నవంబర్ 04)ః మండలం పరిధిలోని పగిడ్యాల్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో,రాస్నం గ్రామంలో డీసీఎంస్ యాలాల ఐకెపి బెన్నూరు డీసీఎంస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని,దొడ్డు వడ్లకు రూపాయలు 2320 సన్నాలకు రూ.2,820 మద్దతు ధర అందిస్తున్నామని తెలిపారు. రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అమ్ముకోవాలని,ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.పేదలకు,రైతాంగానికి మేలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి రెండు లక్షల రుణమాఫీని తెలంగాణ ప్రభుత్వము చేసిందని గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,యాలాల పిఏసిఎస్ చేర్మెన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తంరావు,యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,యాలాల బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, హన్మంత్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొగులప్ప,రాజు యువ నాయకులు కలల్ చంద్రశేఖర్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఐకెపి, డిసిఎంఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ఆశా వర్కర్ల వినతి

- అధికారుల సానుకూల స్పందనతో ఆశా వర్కర్లకు రూ.10,000 పారితోషికం హామీ



ప్రజావాణి లో వినతి పత్రం అందజేసిన ఆశాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 04)ః మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ఆశా వర్కర్లు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణలో పారితోషకం మరియు సర్వేలో ఉన్న సాధకబాధకాలు (ప్రయోజనాలు మరియు ఇబ్బందులు) గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ తీసుకెళ్లింది. ఈ క్రమంలో ఆశా వర్కర్లు జిల్లా అదనపు కలెక్టర్



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన ఆశ కార్మికులు

మరియు డిఎం అండ్ హెచ్ఓ లకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో కలిసి మెమోరాండం అందజేశారు. తమ సమస్యలకు పరిష్కారం కావాలని వారు అధికారులను కోరారు.జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సమగ్ర కుటుంబ సర్వే కోసం రూ.10,000 పారితోషికం ఉందని స్పష్టం చేశారు. సర్వేలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకుడు ఉన్నికృష్ణన్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. రేవతి కళ్యాణి, జిల్లా నాయకులు వాసంతి, హేమలత, అనురాధ, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్




వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 04)ః యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా వాటికి దూరంగా ఉండాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. సోమవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నివారణపై వన్డే వర్క్ షాప్ నిర్వహించి విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వినియోగం వల్ల సమాజం నిర్వీర్యం అయిపోతుందన్నారు. అలాగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక నష్టాలు వాటిల్లుతున్నాయని తెలిపారు. యువత వీటికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోకూడదని సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసి.. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ పుష్పన్ గారు, కమిషనర్ జాకీర్ అహ్మద్, మెడికల్ ఆఫీసర్ నిఖిల్, డివైఓ ఐశయ్య, సిబ్బంది రాజు, శాలిని మరియు విశ్వ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# డిఎం ఎచ్ఓను కలిసిన టిఎన్‌జిఓ నాయకులు



డిఎం ఎచ్ఓను కలిసిన టిఎన్‌జిఓ నాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 04)ః వికారాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన డిఎం ఎచ్ఓను టిఎన్‌జిఓస్‌నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాజిల్లా అధ్యక్షులు శివ కుమార్ మాట్లాడుతూ ..జిల్లాలో ఉద్యోగుల మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లులకు సంబంధించి బిల్లుల పరిశీలన తాండూరు హాస్పటల్ కి పంపిస్తున్నారని దీనివలన ఉద్యోగులు అందరు బిల్లుల విషయం తెలుసుకోవడానికి తాండూరు వెళ్ళవలసి వస్తుందన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్‌లో వుంటే అందరికి సౌలభ్యంగా వుంటుందని తెలిపారు. ఇకనుండి బిల్లుల పరిశీలన జిల్లా హెడ్ క్వార్టర్ పరిధిలో జరుగాలని కోరారు. ఈ మేరకు డిఎం ఎచ్ఓ స్పందిస్తూ దీనిపై పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అజ్మత్ పాషా,కోశాధికారి రమేష్, జాయింట్ సెక్రటరీ హీరలల్,వైస్ ప్రెసిడెంట్ ఫ్రాంక్లిన్, పరిగి తాలూకా అధ్యక్షులు వెంకట్,తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 04)ః చెంగిచెర్ల 33/11కేవి చెంగిచెర్ల పీడర్ పరిధిలో మరమత్తుల కారణంగా మంగళవారం ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు 11కేవి చెంగిచెర్ల ఫీడర్ పరిధిలో విధ్యుత్ అంతరాయం ఉంటుందని విధ్యుత్ అధికారి తెలిపారు. కరెంటు ఉండని ప్రాంతాలు చెంగిచెర్ల ఓల్డ్ విలేజ్, క్రాంతికాలనీ, ద్వారకానగర్, రాధికా నగర్, జలమండలి ఆఫీస్ చెంగిచెర్ల ప్రాంతాల్లో విధ్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విధ్యుత్ అధికారి తెలిపారు.

## గృహ ప్రవేశానికి హాజరైన దర్శకుడు బోయపాటి శ్రీనివాస



నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనివాస్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 4): 'బాహుబలి' చిత్రంలో కాలకేయ పాత్రలో నటించిన ప్రభాకర్ నూతన గృహ ప్రవేశానికి ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ హజరయ్యారు. సోమవారం ప్రభాకర్ సొంత గ్రామం కొడంగల్ నియోజకవర్గంలోని హస్నాబాద్ లో జరిగిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో సినీ నటులు సందడి చేశారు. బోయపాటి శ్రీనివాస్‌తో పాటు దిల్ రమేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సినీ అభిమానులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. గ్రామస్థులతో పాటు అభిమానులు వారితో ఫోటోలు తీసుకునేందుకు ఎగబడ్డారు.

## తాండూరులో పేకాట స్థావరంపై మెరుపు దాడి, 7మంది పై కేసులు నమోదు

- పేకాట రాయుల్ల నుండి 80 వేలు స్వాధీనం

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 04)ః తాండూరు పట్టణంలోని నెహ్రూ గంజ్ లో గల ఒక ఆర్థిదుకాణం పై ఆదివారం రాత్రి పూట పోలీస్ లు మెరుపు దాడి చేశారు. ఇక్కడ పేకాట ఆడుతున్నట్లు పక్క సమాచారం మేరకు జిల్లా టాస్క్ పోర్స్ పోలీస్‌లు, తాండూరు టౌన్ పోలీస్ లు కలిసి దాడులు చేశారు. పేకాట ఆడుతున్న ఏడు మందిని పట్టుకొన్నారు వారి నుండి 80వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. పేకాట రాయుల్లా పై టౌన్ పోలీస్ లు వివిధ సెక్షన్స్ కింద కేసులు నమోదు చేశారు. ఇదిలా ఉండగా పేకాట రాయుళ్లకు అండగా అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు పోలీస్ ల పై వత్తిడి చేసినట్లు ప్రచారం సాగుతుంది. కొందరిని కేసుల నుండి తప్పించ డానికి ఎన్నో ప్రయత్నలు చేశారు. పోలీస్ లు కూడా వారి వివరాలు సరిగా బయట పెట్టలేకపోయరు దింతో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## 1 నుంచి 15 వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలి...

- తహసీల్దార్ వై.వెంకటేషం
- తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం ఏర్పాటు




సమావేశంలో మాట్లాడుతున్న తహ సీల్దార్ వెంకటేషం.

బషీరాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 04)ఃరేషన్ దుకాణాలను ప్రతి నెల 1వ తేది నుంచి 15వ తేది వరకు తెరచి ఉంచాలని తహసీల్దార్ వై.వెంకటేషం తెలిపారు.సోమవారం ఆయన బషీరాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రేషన్ డీలర్లు రేషన్ సరుకులు ప్రతి నెల ఒకవ తేది నుండి 15 వ తేదీ వరకు ఉదయం 8:30 నిమిషాలు నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాలు వరకు,సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ సమయంలో రేషన్ డీలర్లు షాప్ లను ఓపెన్ చేసి రేషన్ బియ్యంను పంపిణీ చేయాలని తెలిపారు.అదేవిధంగా డీలర్ల సమావేశానికి హాజరుకాని డీలర్లకు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# మధుమేహం వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి : డాక్టర్ వీరాజ్ కుమార్

**- ఉచిత వైద్య శిబిరాలతో ప్రజల్లో చైతన్యం కలుగుతుంది - వ్యాధుల పట్ల అవగాహన కలిగినప్పుడే ప్రజలు జాగ్రత్తగా ఉంటారు : మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి**






మొయినాబాద్ మేజర్ న్యూస్ : మధుమేహం వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే షుగర్ వ్యాధిన పడకుండా ఉంటారని డాక్టర్ వీరాజ్ కుమార్ అన్నారు సోమవారం మండల పరిధిలోని మీ శ్రీరామ్ నగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి సహకారంతో శంషాబాద్ మండల ముచ్చింతల్ గ్రామ రెవెన్యూ పరిధిలో గల జిమ్స్ హెూమియోపతి మెడికల్ కళాశాల ఆసుపత్రి, ఎన్ఎస్ఎస్( నేషనల్ సర్వీస్ స్కీమ్) ప్రపంచ మధుమేహం వ్యాధి దినోత్సవా కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జిమ్స్ డాక్టర్స్ బృందం గ్రామంలోని సుమారు 100 మందికి పైగా షుగర్ పరీక్షలు నిర్వహించి ఫ్రీగా మందులు పంపిణీ చేశారు డాక్టర్ వీరాజ్ కుమార్ మాట్లాడుతూ షుగర్ వ్యాధి పట్ల చిన్నతనం నుండే ఎలాంటి ఆహార అలవాట్లు కలిగి ఉండాలన్న విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే షుగర్ వ్యాధి దరిచేరదని ఆయన తెలిపారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చనివెల్లి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు వ్యాధుల పట్ల తినే ఆహారపు అలవాట్ల పట్ల అవగాహన కలిగించేందుకు ఇలాంటి మెడికల్ క్యాంపులో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు గ్రామాల్లోని ప్రజలకు ఆసుపత్రిలు అందుబాటులో లేకపోవడంతో షుగర్ వ్యాధిగ్రస్తులు సరియైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల వ్యాధుల బారిన పడుతున్నారన్నారు మండలంలోని ప్రతి గ్రామంలో ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి వ్యాధుల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు తమ గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి షుగర్ పరీక్షలు చేసి ఫ్రీగా మందులు పంపిణీ చేసిన జిమ్స్ హెూమియోపతి ఆస్పత్రి వైద్య బృందానికి నేషనల్ సర్వీస్ స్కీమ్ విభాగం వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ హనుమంతు డాక్టర్ పావని జిమ్స్ పిజి డాక్టర్లు నర్సులు హాస్పిటల్ బృందం వైద్యులు పాల్గొన్నారు.

# మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

**- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రాక**

**- భైరపోగు శివకుమార్ మాదిగ - ఎమ్ఎస్ఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి ఇంచార్జీ**



శంషాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 04) : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 6 న జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సదస్సు జయప్రదం చేయాలనీ శివకుమార్ మాదిగ పిలుపు నిచ్చారు. శంషాబాద్ మండల్ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెఎఫ్ స్టేట్ సెక్రటరీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి భైరపోగు శివకుమార్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు. ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ,రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు అని విమర్శించారు . దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం అవుతుందని మాదిగలు ఎంతో సంతోషించారన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు . విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది. ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదు ఒక జాతికి న్యాయం చేయడం కన్నా ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడమే ఎక్కువా...? అని ప్రశ్నించారు. మల్లిఖార్జున ఖర్గే ,కొప్పుల రాజు ను చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడు ..రాష్ట్రంలోని మాల ప్రజాప్రతినిధులకు తలొగ్గి ఉద్యోగాలు దోచి పెట్టే కార్యక్రమానికి పూనుకున్నాడు. మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 6న తుక్కుగూడ లో జరిగే మాదిగల ధర్మ యుద్ధ సదస్సును మాదిగ మాదిగ ఉపకులాలు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమం లో ఎమ్మెసెఫ్ జిల్లా అధ్యక్షులు నాని, భాను ప్రసాద్, శంషాబాద్ మండల్ అధ్యక్షులు పాల మహేష్ మాదిగ, సిద్దు, అఖిల్, పవన్, సాయి, ధరణి, వర్షరేవతి, శ్రీచరణ్, కళ్యాణ్, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చూడ ముచ్చటగా రాజ రాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవము



కేశంపేట్ మేజర్ న్యూస్ (నవంబర్ 4):మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో రాజరాజేశ్వర స్వామి విగ్రహ "లింగ " ప్రతిష్టాపన మహెూత్సవము లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, సురేష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య కేశంపేట మండలం బిజేపి అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్, నరేందర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, గ్రామ పెద్దలు ముఖ్యులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ : ప్రెస్ మీట్ పాపిరెడ్డిగూడెం గ్రామంలో రాజారాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అనంతరం పత్రిక సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. బీసీల స్థిర కాల ఆకాంక్ష దేశంలోనే మొదటిసారి "కుల గణన " కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మన దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినా సామాజిక, విద్యా, దేశ అభివృద్ధి ముందుకు సాగాలని ఆనాటి ప్రభుత్వా పెద్దలు ఆకాంక్షించారు. అదేవిధంగా భాషలు ప్రాంతాల, కోసం కొట్టుమిట్టాడుతున్న ప్రజల అందరికీ సమానమైన హక్కు కోసం రాజ్యాంగం ఏర్పాటు చేశారు అని అన్నారు. కానీ కుల వ్యవస్థ ద్వారా అందరికీ సమానంగా రాజ్యాధికారం హక్కు రావడానికి దశ- దిశ ,సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ ముందుకు వచ్చారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆర్థికంగా ముందుకు సాగాలని ఉద్దేశంతో యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం పై నమ్మకం ఉన్నందున ప్రజలు ప్రజాపాలన సాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద రైతు బిడ్డ ను ముఖ్యమంత్రి పదవిలో ఉంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బిసి కుల గణ కోసం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం కోసం అందరినీ ఒప్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దీ అని అన్నారు .దేశంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వం పత్రికల గొంతు నొక్కి ప్రజా సంఘాల ను అణిచివేసిన ఘనత గత 10 సంవత్సరాల ప్రభుత్వంలో కొనసాగిందని గుర్తు చేశారు. ఈ పత్రిక సమావేశంలో కేశంపేట్ మాజీ జెడ్పిటి సి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, జగదీశ్వర్, శివ శంకర్ గౌడ్, రఘు నాయక్, అగునూరి విశ్వం, పాల్గొన్నారు.



# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**★ప్రభుత్వం కళాశాలలో అవగాహన కార్యక్రమంలో సీఐ సీతారాం**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 04): విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉండాలని సీఐ కె.సీతారాం పేర్కొన్నారు. సోమవారం కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్టీ డ్రగ్స్,ఎన్‌డీపీఎస్, సైబర్ క్రైమ్, షీటీం,పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా సీఐ, ఎస్ సైదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విద్యార్థులు భవిషత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువే ప్రధాన ఆధారమని, మంచిగా చదువుకుని మంచి మార్గాన్ని ఏర్పరుచుకోవాలని చూచించారు. చెడువసనాలకు గురైతే అనేక దుష్పరిణామాలు ఎదురుకోవల్సి వస్తుందని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంగరాజు, అధ్యాపకులు సైదులు, సర్వతాలు, జ్యోతి, రామిరెడ్డి, శ్రీనివాస్, రాధ, ప్రవీణ, యాదయ్య,పెద్దయ్య, రఘువులు,సుధారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి ధాన్యానికి 500 బోనస్ ఇచ్చి మాటనిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**★మండల మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 04): అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన ప్రధాన హామీ వరిధాన్యానికి 500 బోనస్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని మండల మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలో సహకారం సంఘం వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ఈసందర్భంగా మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్, సింగిల్ విండో డైరెక్టర్లు సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి, సాధ పాండురంగారెడ్డి, నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... మేలు రకం ధాన్యం క్వింటాలుకు 2320 రూపాయలు 500 బోనస్‌తో కలిపి 2820 రూపాయలు రైతు ఖాతాలలోకి జమ అవుతాయని తెలిపారు.స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి లాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతులంటే ఎనలేని ప్రేమ అని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని గిట్టు భాటు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్, ఎన్‌స్‌యుఐ నాయకుడు ఆలేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వీఏవోల సమస్యలు పరిష్కరించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 04): వీఏవోల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. సోమవారం వీఏవోలు ఐకెపీ కార్యాలయం ముందు నిరసన చేసి అనంతరం ఏపీఎం కవితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వీఏవోలు గత 20 సంవత్సరాల నుండి చాలిచాలని జీతాలతో పని చేస్తున్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని 3 నెలల పాటు ధర్నా నిర్వహించామని తెలిపారు. సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యదోరణి వహించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదే దోరణిలో నడుస్తుందని అన్నారు. ప్రజల అభివృద్దిలో భాగస్వామ్యులుగా ఉన్న వీఏవోల సమస్యలు పరిష్కరించాలని 11,12 తేదీల కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సరస్వతీ, సీనియర్ నాయకురాలు శారద, శోభ, లక్ష్మి, భారతమ్మ, అండాలు, కవిత, రేణుక, సబిత,అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

## గాదె రాము నేతృత్వం: దమ్మాయిగూడ

# ఆర్య వైశ్య సంఘం కొత్త కమిటీకి శుభారంభం



కీసర,మేజర్ న్యూస్(నవంబర్,04):ఆర్య వైశ్య సంఘం దమ్మాయిగూడ మున్సిపల్ శాఖ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ గాదె రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం దమ్మాయిగూడ సిద్ధార్థ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ సభ్యత్వాల వైస్ చైర్మన్ వాస కిరణ్ కుమార్, జిల్లా పిఆర్ఓ కమిటీ చైర్మన్ రేణిగుంట మహేష్ కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సంతోష్ మంచన, జిల్లా కార్యవర్గ సభ్యులు టి. రమేష్ గుప్తా పాల్గొన్నారు.

**కమిటీ ఇతర పదవులకు ఎన్నికైనవారు:**

– ఉపాధ్యక్షులు: బోనుగుల లక్ష్మణ్ రావు, చింతా కరుణాకర్, పూర్ణ చందర్, రాజా నాగేంద్ర– కోశాధికారి: తౌడుపునూరి వినేష్ కుమార్ – ప్రధాన కార్యదర్శి: మంచాల చంద్ర శేఖర్– సంయుక్త కార్యదర్శి: టి. రమేష్– ఆర్గనైజింగ్ సెక్రటరీ: రేపల్లె రమేష్– వర్కింగ్ ప్రెసిడెంట్: మోటమర్రి ప్రవీణ్ కుమార్– సలహాదారులు: సారపు శ్రీనివాస్, సి. నాగరాజ్– కార్యవర్గ సభ్యులు: గొల్ల శివ కుమార్, విజయ్ కుమార్ గుప్తా. ఈ కొత్త కమిటీ ఆర్య వైశ్య సంఘం దమ్మాయిగూడఅభివృద్ధికి కృషి చేస్తుందని అధ్యక్షుడు గాదె రాము పేర్కొన్నారు.

# ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- ఉపయోగాలు ఉద్దేశాన్ని ప్రజలకు వివరించాలి
- రైతు వేదికలో ఎన్యుమరేటర్లకు శిక్షణ
- మండల స్పెషల్ ఆఫీసర్ మల్లేశం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారి మల్లేశం

ధారూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 04)ః ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కుల, సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్ మల్లేశం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్యూమరేటర్లుగా నియామకమైన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్యుమరేటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగామండల స్పెషల్ ఆఫీసర్ మల్లేశం మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు,అభివృద్ధి పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం ఇంటింటి కుల,సమగ్ర కుటుంబ సర్వే చేపడుతుందన్నారు. ఈ సర్వే ఉపయోగాలు, ఉద్దేశాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇంటింటికి వెళ్లి మర్యాదగా నడుచుకుని పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. తప్పులు లేకుండా సర్వే పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్సింలు,ఎంపీవో షఫీ ఉల్లా ఖాన్,ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

## గ్రామ ప్రజల సేవలో ముందడుగు

### చీర్యాల రోడ్ నెంబర్ 24లో బోర్ వేసి, మూడు కొత్త వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు పునాది



**బోరు వేసిన అనంతరం మోటార్ పంపు సెట్ బిగిస్తున్న దృశ్యం...**

కీసర,మేజర్ న్యూస్(నవంబర్,04):చీర్యాల గ్రామంలో రోడ్ నెంబర్ 24లోని పార్క్ స్థలంలో బోర్ వేయడం జరిగింది. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, గ్రామంలో వాటర్ ప్లాంట్లు నెలకొల్పేందుకు కొన్ని రోజుల క్రితం ప్రణాళికలు రూపొందించామని మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్ రెడ్డి, మరియు మాజీ వార్డ్ మెంబర్లు బి. ఆంజనేయులు, ఎస్. గౌరీ శంకర్ గౌడ్, ఎం. శ్రీహరి గౌడ్, డి. రమేష్ గౌడ్, పి. ఆంజనేయులు, కె. బాలరాజు యాదవ్, పూస సత్తయ్య, ఇ. సత్యనారాయణ, కె. నవీన్ యాదవ్, ఇ. రాము, బి. కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే,డంపింగ్ యార్డ్ రాంకీ సంస్థ వారు మూడు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. వాటిలో ఒకటి ప్రాథమిక పాఠశాలలో, మరోటి అంబేద్కర్ క్లబ్ ఎదురుగా, మరియు ఇంకొకటి రోడ్ నెంబర్ 24 పార్క్ స్థలంలో ఉంటాయని మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు హాజరయ్యారు.

## బిజెపి సభ్యత్వ నమోదు చేయించిన బీజేపి నాయకులు వడ్ల నందు



బంట్వారం, మేజర్‌న్యూస్ (నవంబర్ 04)ః బంట్వారం మండలం,యాచారం గ్రామము లో బీజేపీ పార్టీ సభ్యతత్వాన్ని వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శరణరెడ్డి, బూత్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,వికారాబాద్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 11 నుండి 14 వరకు 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్

### జోనల్ ఆఫీసర్ ఐ. నిర్మల




వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 04)ః ఈ నెల 11 నుండి 14 వరకు 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జోనల్ ఆఫీసర్ ఐ. నిర్మల పేర్కొన్నారు. సోమవారం కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ స్పోర్ట్స్‌మీట్ వికారాబాద్ శివారెడ్డిపేట్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ రమాదేవి, డిసిఓ సాయి లత, ప్రిన్సిపల్స్, పిఈటి, పిఈడి పాల్గొన్నారు.

# డిజిపిని కలిసిన డీఎస్పీగా పదోన్నతి పొందిన జి.శ్రీనివాస్



డిజిపికి బోకే అందజేస్తున్న డీఎస్పీ శ్రీనివాస్.

పరిగి,మేజర్‌న్యూస్(నవంబర్ 04)ఃవికారాబాద్ జిల్లా పరిగి సీఐగా విధులు నిర్వహిస్తున్న నేతి శ్రీనివాస్ డిఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో డిజిపి జితేందర్‌ను మార్యదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు.

## "నాగారం ప్రజల సొమ్ము వృధా!

### శిథిలమైన మూత్రశాలపై జేఏసీ గళం"






కీసర,మేజర్ న్యూస్ (నవంబర్,04): నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శిల్పా నగర్‌లో రూ. 4.5 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రజా మూత్రశాల ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది.చెత్త, చెదారం, చెట్లు మరియు పాములు తిరుగుతున్న ఈ స్థితి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తోంది. జాయింట్ యాక్షన్ కమిటీ ఈ పరిస్థితిని ప్రశ్నిస్తూ, ప్రజల సొమ్ముతో నిర్మించిన ఈ మూత్రశాల ఎందుకు ఉపయోగించబడడం లేదని ప్రశ్నిస్తోంది.ఈ సమస్యను పరిష్కరించడానికి, స్థానిక మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని మూత్రశాల శుభ్రత, నిర్వహణ మరియు సక్రమ వినియోగం కోసం సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించాలని కోరారు.ప్రజల ఆరోగ్యం మరియు సౌకర్యం దృష్ట్యా, ఈ అంశంపై సంబంధిత అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ప్రజల తరపున జేఏసీ కోరుతోంది.

## నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి నుంచి మహా పడి పూజకు భారీ విరాళం



కీసర,మేజర్ న్యూస్(నవంవర్,04):తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో నవంబర్ 30న జరగనున్న 18 పడుల మహా పడి పూజ మహెూత్సవానికి నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సమాజం పూజా కార్యక్రమం కోసం రూ. 2,00,000/- విరాళం అందించారు. ఈ సందర్భంగా తత్వమసి సేవా సమాజం వారు, స్వామి వారి కృప చంద్రారెడ్డి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి కీసర వైస్ చైర్మన్,బెస్త వెంకటేష్, మామిడి పాపి రెడ్డి, రామిడి మల్లారెడ్డి, మరియు ఘనపురం వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

# బడంగ్పేట్ కార్పోరేషన్ ఖజానా కన్నా మేయర్ ఖజానా ఎక్కువే

▶▶ బడంగ్పేట్ మున్సిపల్ పాలకవర్గంలో ప్రశ్నించే గొంతుక ఉందా... ▶▶ 100 ఫీట్ల రోడ్డుకు ఆమోదముద్ర వచ్చిందా...! ▶▶ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుంటే మేయర్ కమిషనర్ కు కనిపించడం లేదా...? ▶▶ ఖాళీ స్థలాలు పార్కుల్లో అక్రమ జరుగుతుంటే పట్టించుకోరా...? ▶▶ ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మేయర్ పట్టించుకోకుంటే అంతా నిజమైన అని అనుకోవాలా...వెంకట రెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్ ( నవంబర్ 04):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పూర్తి స్థాయి టిపిఓ ఎందుకు లేదు,పై అధికారులకు ఫిర్యాదు చేసిన వారి నుండి ఒత్తిడి వచ్చిన పట్టించుకోకపోవడం సిగ్గుచేటు మేయర్ అన్నిటికి సమాధానం చెప్పే వరకు వదిలిపెట్టేది లేదు నీ బడంగ్పేట్ బిజెపి కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట రెడ్డీ డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని, కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బడంగ్పేట్ నుండి ఆదిభట్ల టిసిఎస్ రోడ్ నెంబర్ 26 లో రోడ్డుకు ఇరువైపులా భారీగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. కార్పొరేషన్ పాలకవర్గాన్ని అడుగుతున్న ఈ రోడ్డు ప్రతిపాదన ఉందా.. అది మీ దృష్టికి వచ్చిందా... ఈ రోడ్డు పై మీకు అవగాహన ఉందా అని వెంకటారెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఈ రోడ్ ను 100 ఫీట్లకు కుదించారనీ గతంలో నాలుగు గోడల మధ్య తీర్మానం చేశారు. అన్ని పనులకు తీర్మానం చేసినట్టుగా ఈ రోడ్డు కూడా అలాగే తీర్మానం చేశారా.. తీర్మానం చేసినప్పుడు అన్ని పనులకు ఆమోద ముద్ర పడినట్టు ఈ రోడ్డు కూడా ఆమోదం ముద్ర వచ్చిందా... దీనిని ప్రభుత్వ పరిశీలన చేసిందా... గెజిట్ వచ్చిందా.... అని ఆయన పాలకవర్గాలతో పాటు కమిషనర్ ను ప్రశ్నించారు. రోడ్డు కిరువైపులా 100 ఫీట్లకు సెట్ బ్యాక్ చేసుకొని భారీగా సెల్లార్ తీసి నాలుగు ఐదు అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయమై కమిషనర్, మేయర్ కి స్వయంగా ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ మేయర్, కమిషనర్ స్పందించలేదు రోడ్డు కిరువైపులా భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మేయర్,కమిషనర్ ఎందుకు పట్టించుకోలేదని ఆయన హెచ్చరించారు. అదే 100, 150 గజాలలో చిన్నా,చితక వ్యాపారస్తులు నిర్మాణాలు చేపడితే టిఎస్ బి ఎస్ కింద 1,50,000 కట్టి పర్మిషన్ తీసుకుంటున్నారు. మెయిన్ రోడ్డు మీద ఉన్న వారు అక్రమంగా నాలుగో,ఐదు అంతస్తులు బిల్డింగులు కట్టి లక్షల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుంటే మేయర్,కమిషనర్ కు ఇది కనిపించడం లేదా అని వెంకటరెడ్డి ప్రశ్నించారు. వాటికి అనుమతులు ఉన్నాయా.. లేదా...మేయర్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భారీగా అక్రమ నిర్మాణాలు ఎక్కడో జరగడం లేదు మేయర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో జరుగుతున్న మేయర్ కమిషనర్ కు కనిపించడం లేదా... ఇదంతా కమిషనర్ మేయర్ కు తెలిసి జరుగుతుందా వీటిపై పూర్తి విచారణ జరిపించి నిజా నిజాలు మీడియా ముందుకు తీసుకువచ్చి సమాధానం చెప్పాలని వెంకటారెడ్డి డిమాండ్ చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో భారీగా ప్రభుత్వ ఆస్తులు, పార్కులు అక్రమన గురవుతున్నాయని, ఇప్పటివరకు మేయర్ ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదు అని ప్రశ్నించారు. మూడు నెలల కాలంతో మేయర్ పదవి ముగుస్తుందని అనుకుంటున్నారా... అలా మీరు అనుకోని సమాధానం చెప్పకపోతే వీటన్నిటికీ మీరే బాధ్యులుగా భావించాల్సి వస్తుందని ఆయన అన్నారు.గతంలో పెద్దబావి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర ఉన్న నాలా దానికి శాశ్వత పరిష్కారం చేస్తామని చెప్పారు. కమిషనర్ మాత్రం నాలా రెండు నెలల వరకు ఉంటుందని స్వయంగా లెటర్ రాయడం ఏంటి చరిత్రలో ఒక అధికారి ఇలా లెటర్ రాయడం ఎక్కడా లేదని ఆయన అన్నారు. రెండు నెలలు కావస్తుంది ఆ నాలా మాయమవుతుందని ఆయన అన్నారు. ఎక్కడ జరగని చిత్ర విచిత్రాలు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరగడం విడ్డూరంగా ఉందన్నారు.ఎన్నిసార్లు మేయర్,కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పై అధికారులకు ఫిర్యాదు చేస్తే సి డి ఎం అధికారులు స్పందించి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అక్రమాలకు పూర్తి వివరణ ఇవ్వాలని సిడిఎం మేయర్ ని ఆదేశించిన ఇప్పటివరకు ఎలాంటి చలనం లేకపోవడం సిగ్గుచేటు పూర్తిస్థాయిలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో టి పి ఓ అధికారిని నియమించుకోకపోవడం మేయర్ అసమర్థత కాదా... అని వెంకటరెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ అధికారులు ఇష్టానుసారంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్షల రూపాయలు దోచుకుంటున్న ఎవరికి చలనం రావడం లేదు ఇప్పటికైనా మేయర్ స్పందించి మేము ఫిర్యాదు చేసిన వాటిపై మీడియా ముందుకు వచ్చి సమాధానాలు చెప్పాలని అన్నారు. కార్పొరేషన్ లో అంతట అక్రమాలు, కబ్జాలు జరుగుతున్నాయని ఎంతమంది ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మేయర్ కమిషనర్ కు ఎందుకు పట్టించుకోరు. ఎవరు ఎన్ని ఫిర్యాదులైనా చేసుకోండి ఆ పని మేము చేసుకుంటామని అన్నట్టుగా వింత ధోరణిగా ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు.ఎన్నోసార్లు ఎన్నో పత్రికలలో వచ్చిన మేయర్ కమిషనర్ స్పందించకపోవడం ఇంతకన్నా దారుణం ఉంటుందా అని ఆయన అన్నారు. కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలకు కబ్జాలకు మేయర్ కమిషనర్ సమాధానం చెప్పే వరకు బిజెపి పోరాటం చేస్తుందని వెంకటరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ బీజేవైఎం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, బి ఎం సి ఉపాధ్యక్షుడు శివారెడ్డి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగురింత నరసింహారెడ్డి ఆశీర్వచనాలు




బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 04):మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ సాయి బాలాజీ కన్వెన్షన్ లో సిఐ వెంకటేశ్వర్లు నూతన గృహప్రవేశ మహోత్సవంలో బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహారెడ్డి అప్పారావు కళ్యాణ్ చిరంజీవి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ కోర్సుల నిర్వహణలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఏ ప్రైవేట్ సంస్థతో అనుబంధం గానీ భాగస్వామ్యం గాని లేదు : ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య**



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ 22 జూలై వరకు వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కొన్ని ప్రైవేట్ సంస్థలు చేసుకున్న అవగాహన ఒప్పందాలను పునః పరిశీలన జరిపిన తర్వాత ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఉన్నందున ఈ అవగాహన ఒప్పందాలను రద్దు చేయడం జరిగిందని ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ తో భాగస్వామ్యం ఉందని చెప్పుకొంటున్న ప్రైవేట్ సంస్థలతో ఉన్న ఒప్పందాలను నేడు రద్దు చేశారు. ప్రైవేట్ సంస్థలకు వ్యవసాయ విశ్వవిద్యాలయంతో ఎలాంటి సంబంధం లేదన్న విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, సామాన్య ప్రజలు గమనించాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం తో ఎలాంటి ప్రైవేట్ సంస్థలతో వ్యవసాయ విద్య కోర్సుల కోసం భాగస్వామ్యంగానీ, గుర్తింపు ఇవ్వడంతో గాని సంబంధం లేదని స్పష్టం చేశారు. కొన్ని ప్రైవేటు సంస్థలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం పేరును వాడుకొని వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా మరియు బ్రోకర్ల ద్వారా సీట్లు ఇప్పిస్తామని, అలాగే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం తో అనుబంధం ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం దృష్టికి వచ్చిందని, ఈ విషయాలను నమ్మవద్దని ఆయన తెలిపారు.

# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## – మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి










కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని మాజీ మంత్రి పటోల్ల సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు అన్నారు. మండలంలో పేద ప్రజలకు ఆపదవస్తే ఆదుకోవడానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజనీసాయిచంద్, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై జర్పుల రాధాకృష్ణ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ ఇప్పటివరకు తన ట్రస్ట్ ద్వారల అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తన కుమారుడి స్మారకార్థం ఏర్పాటుచేసిన ఈ ట్రస్టు ద్వారా ఇకనుండి తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను దత్తత తీసుకొని వాళ్లను ఉననత చదువులు చదివించే బాధ్యతను తీసుకుంటుందని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు లేని ఆడపిల్లల పెళ్లిచేసే బాధ్యతను ట్రస్టు తీసుకుంటున్నట్లు తెలిపారు. దానికి తోడు ఆడపిల్ల వివాహానికి తులం బంగారం పెట్టే బాధ్యతను ట్రస్టు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, ˇర్కల్‌పహాడ్ తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్, రావిచేడ్ మాజీ ఎంపిటిసి బొప్పిడి గోపాల్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, వెల్దండ మాజీ జడ్‌పిటిసి విజితా రెడ్డి వివిధ మండలాల బిఆర్‌ఎస్ నాయకులు, దశరథ్‌నాయక్ అభిమానులు, ట్రస్ట్ ద్వారా సేవలు పొందిన ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు



యాచారం మేజర్ న్యూస్( నవంబర్ 4): మాజీ సర్పంచ్ లకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలంటూ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి సోమవారం పిలుపునిచ్చిన నేపథ్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్ లను ముందస్తుగా యాచారం పోలీసులు అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా మొండి గౌరెల్లి మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్పులు చేసి, కూలి పనులు చేసి గ్రామాభివృద్ధికి ఖర్చు చేసామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మహేందర్ ఏడాది దగ్గరకు వస్తున్నా పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మా వ్యదలు అర్థం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులు సాంక్షన్ చేయాలని కోరారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 04): ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ పి సరస్వతి ఎన్యూమరేటర్లు కు కార్పొరేషన్ పరిధిలోని సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే సంబంధించి కుటుంబాల గుర్తింపు తేదీ 6 నుండి 18 వ తారీకు వరకు ఉంటుందని కమిషనర్ తెలిపారు.ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి ఇంటి యజమానీ అడిగి సమాచారం సేకరించి వారి పేర్లు ఇంటి నెంబర్లను గుర్తించినట్లు స్టిక్కర్లు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం అగుటకు సంబంధిత గృహస్థులు సహకరించవలసినదిగా కోరడమైనది. ఎ జి టి ఉపాధ్యాయులకు మున్సిపల్ కార్యాలయంలో శిక్షణ తరగతులను నిర్వహించడమైనది కమిషనర్ తెలిపారు.